సాక్షి 24|7

శ్రీకాకుళం

శనివారం 6-1-2018



మాస్టర్స్ బ్లాస్టర్స్!

మాస్టర్స్ బ్లాస్టర్స్ అనిపించుకున్నారు. వయసు మీద పడుతున్నా ప్రతిభ తగ్గలేదని రుజువు చేశారు. వయసులోనే కాదు ఆటలోనూ తాము మాస్టర్లమేనని నిరూపించారు. జిల్లా కేంద్రంలోని పురుషుల డిగ్రీ కళాశాల మైదానం వేదికగా శుక్రవారం మొదలైన మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో క్రీడాకారులు అదరగొట్టారు. పోటీల్లో అత్యున్నత రీతిలో రాణించారు. కుర్రాళ్లతో పోటీ పడగలమంటూ ముందుకు ఉరికారు.

16లో ▶

సంక్రాంతి కళ!

- వస్త్ర దుకాణాలకు కొనుగోలుదారుల తాకిడి
- గత నెల 20వ తేదీ నుంచే మొదలైన సందడి
- మొదటి వారం నుంచి మరింత పెరిగిన రద్దీ
- మహిళలను ఆకట్టుకుంటున్న ఆఫర్లు, డిస్కౌంట్లు
- జీఎస్‌టీతో ధరలు పెరిగినా కనిపించని ప్రభావం
- ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్ షోరూంలు వెలవెల
- బంగారం దుకాణాల్లోనూ రద్దీ అంతంతే

పెద్ద నోట్ల రద్దు ప్రభావంతో గత ఏడాది అంతంతమాత్రంగానే సాగిన వస్త్ర వ్యాపారం ఈసారి ఒక్కసారిగా పెరిగింది. సాధారణంగా డిసెంబర్ ఆఖరివారం నుంచి నెమ్మదిగా మొదలై జనవరి తొలి వారం నాటికి వ్యాపారం పుంజుకుంటుంది. కానీ ఈసారి డిసెంబరు 20వ తేదీ నుంచే దుకాణాల్లో సందడి మొదలైంది.



కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న శ్రీకాకుళంలోని జీటీ రోడ్డు

సాక్షి ప్రతినిధి–శ్రీకాకుళం: జిల్లాకు సంక్రాంతి కళ వచ్చేసింది. పెద్ద పండుగగా పిలుచుకునే సంక్రాంతి అంటే.. వస్త్రాల కొనుగోలుకే ఎక్కువ మంది ప్రాధాన్యం ఇస్తారు. ఈసారి కూడా అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఈ జనవరిలో జీతాలు చేతికి అందిన తర్వాత ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగుల కుటుంబాలు కూడా మొదటి వారంలో షాపింగ్‌కు వస్తుండటంతో దుకాణాలన్నీ కళకళలాడుతు

- మిగతా 2లో ▶

అక్రమ కట్టడం

కనిపించలేదా?

- ముఖ్యమంత్రికి వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ ధర్మాన సూటిప్రశ్న
- సూర్యనారాయణస్వామి ఆస్తికే రక్షణ కల్పించలేని అసమర్థ పాలన
- కలెక్టర్ నుంచి కమిషనర్ వరకూ మొత్తుకున్నా 'దృష్టికి రాలేదా'?
- స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ అక్కడకు రాగానే ముఖం తిప్పేస్తున్నారా?
- బడ్జెట్ హోటల్ నిర్వాహకుల అక్రమాలకు ముడుపులందాయా?
- రూ.10 కోట్ల స్థలం గురించి పట్టని స్వార్థ పాలకుల పనిపట్టండి
- శ్రీకాకుళం ప్రజలకు ధర్మాన, తమ్మినేని, రెడ్డి శాంతి పిలుపు



శ్రీకాకుళంలో బడ్జెట్ హోటల్ పక్కన అక్రమ కట్టడం వద్ద నిరసన తెలుపుతున్న ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం, రెడ్డి శాంతి తదితరులు

సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: రాష్ట్రంలో ఏ మూలన ఏం జరిగినా తాను మీట నొక్కితే డ్యాష్‌బోర్డులో కనిపిస్తుందని చెప్పుకొనే ముఖ్యమంత్రి చంద్రబాబుకు శ్రీకాకుళం నగర నడిబొడ్డున రూ.10 కోట్ల విలువైన దేవస్థాన భూమిలో అక్రమ కట్టడం ప్రత్యక్షం కాలేదా? అని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ ధర్మాన ప్రసాదరావు ప్రశ్నించారు. జిల్లా కలెక్టరు నుంచి దేవాదాయశాఖ కమిషనర్ వరకూ వెళ్లి మొత్తుకున్నా మీ దృష్టికి రాలేదా అన్నారు. రోజుకు నాలుగు సార్లు అటునుంచే తిరిగే స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ అక్కడకు రాగానే ముఖం అటు తిప్పేసుకుంటున్నారా? ఎందుకీ నాటకాలు? బడ్జెట్ హోటల్ నిర్వాహకుల దుశ్చర్యపై మీకు ఎందుకంత ప్రేమ? మీ మౌనానికి కారణమేమిటి? ముడుపులేనా? అంటూ పాలకుల తీరును దుయ్యబట్టారు. ఈ చేతకాని పాలకులు ప్రజలు హారతులిస్తున్నారని సంబరపడితే తర్వాత మంటపెట్టే

2లో ▶

జి.సిగడాం కేజీబీవీలో కలకలం!



అస్వస్థతకు గురైన బాలికలు

జి.సిగడాం మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో కలకలం రేగింది. 31 మంది విద్యార్థినులు శుక్రవారం అస్వస్థతకు గురయ్యారు. దీంతో అప్రమత్తమైన సిబ్బంది తక్షణమే వైద్య సేవలు అందించడంతో 10 మంది వెంటనే కోలుకున్నారు. మరో 21 మంది వైద్య సేవలు పొందుతున్నారు. విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిన వెంటనే వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు హుటాహుటిన కేజీబీవీకి చేరుకొని పరిస్థితిపై ఆరా తీశారు. ఎస్‌ఓ, ఏఎన్‌ఎంలను సస్పెండ్ చేశారు.

జి.సిగడాం: స్థానిక కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 202 మంది విద్యార్థినులు చదువుతున్నారు. వీరంతా శుక్రవారం ఉదయం వరకూ బాగానే ఉన్నారు. ఆ తరువాత ఒకరి తరువాత ఒకరు ఇలా 31 మంది వాంతులు, విరేచనాలతో కుప్పకూలిపోయారు. దీంతో కేజీబీవీలో ఉండే వైద్య సిబ్బంది అప్రమత్తమయ్యారు. ప్రాథమికంగా వైద్య సేవలు అందించడంతో 10 మంది వెంటనే కోలుకున్నారు. మిగిలిన 21 మందిలో లంక ఉషారాణి, పైడి లావణ్య, బోనేల మౌనిక జ్వరంతో బాధపడుతున్నట్టు

2లో ▶

- అస్వస్థతకు గురైన బాలికలు
- 31 మందికి వాంతులు, విరేచనాలు
- కోలుకున్న 10 మంది విద్యార్థినులు
- చికిత్స పొందుతున్న మరో 21 మంది
- స్పెషల్ ఆఫీసర్, ఏఎన్‌ఎం సస్పెన్షన్

క్షణికావేశం.. కన్నీరే మిగిల్చింది

- కొడుకును హత్య చేసి మనోవేదనకు గురైన తండ్రి
- సబ్‌జైల్‌లో నిందితుడు సీతంనాయుడు మృతి

3లో ▶

మత్స్యకారులపై ఎందుకంత చిన్నచూపు?

- చంద్రబాబు అగౌరవ పరచడంపై మత్స్యకారుల మండిపాటు

6లో ▶

అక్రమ కట్టడం కనిపించలేదా?



ప్రసంగిస్తున్న ధర్మాన ప్రసాదరావు

▶మొదటిపేజీ తరువాయి

కార్యక్రమం ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా కళ్లు తెరచి బడ్జెట్ హోటల్ పక్కన అక్రమ కట్టడాన్ని కూల్చేయకపోతే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అదేదో తామే చేస్తామని స్పష్టం చేశారు. అరసవల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానానికి చెందిన భూమిలో అక్రమంగా కన్వెన్షన్ హాల్ నిర్మాణం జరుగుతున్నా పాలకుల నిర్లక్ష్యంపై ధర్మాన నేతృత్వంలో శుక్రవారం ఉదయం వైఎస్సార్‌సీపీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశాయి. శ్రీకాకుళంలోని పార్టీ జిల్లా కార్యాలయం నుంచి బడ్జెట్ హోటల్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అక్రమ నిర్మాణంపై పాలకుల వైఖరిపై నిరసన తెలిపారు.

పార్టీ కార్యకర్తలు, నగర ప్రజలనుద్దేశించి ధర్మాన ప్రసంగిస్తూ... ప్రజాస్వామ్యంలో అధికారం, పదవులు శాశ్వతం కాదన్నారు. కానీ ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చినవారు ప్రజల సంక్షేమం కోసం, ప్రజాధనం, ప్రభుత్వ ఆస్తుల రక్షణ గురించి ఆలోచించాలే తప్ప ముడుపులు, స్వార్థ ప్రయోజనాల కోసం కాదన్నారు. ధార్మిక, ప్రజాసంబంధిత అవసరాలకు ఉపయోగపడే టీటీడీ కల్యాణ మండపం, భక్తుల కోసం బడ్జెట్ హోటల్ సాధించడానికి తాను మంత్రిగా ఉన్నప్పుడు ఎంతో కృషి చేశానన్నారు. టీటీడీ నుంచి రూ.8 కోట్ల నిధులు మంజూరై టెండర్ల దశకు వచ్చిన కల్యాణ మండపం పనులను తదుపరి అధికారంలోకి వచ్చిన టీడీపీ పాలకులు మూడున్నరేళ్లుగా ముందుకెందుకు తీసుకెళ్లలేదని ప్రశ్నించారు. కేవలం తన కృషితో వచ్చింది కాబట్టే అలా చేశామని టీడీపీ నాయకులు భావిస్తే... ఇప్పుడు ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి రోజూ ప్రయాణిస్తున్న రోడ్డు తాను వేసిందేనని, దాన్ని తవ్వించేస్తారా? అని అధికార పార్టీ నాయకుల తీరును ఎండగట్టారు. జిల్లా కేంద్రంలో ధార్మిక కార్యక్రమాలకు, సభలకు, ప్రజా అవసరాలకు తగిన వేదిక లేదని, టీటీడీ సహకారంతో కల్యాణ మండపం నిర్మించాలని మంత్రిగా తానెంతో తపించానని ధర్మాన గుర్తు చేశారు. ఇప్పుడు ఆ సంకల్పాన్ని కొనసాగించాల్సిన తెలుగుదేశం



అక్రమ కట్టడం ఎదురుగా మర్రిమొక్కను నాటుతున్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు

పాలకులు నాశనం చేసే పనులు చేస్తుంటే తాను చూస్తూ ఉండబోనన్నారు. సూర్యనారాయణస్వామి దేవస్థాన అర్చకులకు ఇనాం కింద ఇచ్చిన 2.60 ఎకరాల భూమిలోని 1.40 ఎకరాల్లో బడ్జెట్ హోటల్, 1.20 ఎకరాల్లో కల్యాణ మండపం నిర్మాణం కోసమని తాను వారిని ఒప్పించానన్నారు. నాటి ముఖ్యమంత్రులు రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డిలతో మాట్లాడి అనుమతులు తెచ్చానన్నారు. రూ.17 కోట్లతో నిర్మించిన

ఎమ్మెల్యే, ఎంపీ వైఖరి సరికాదు...



శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోనే దేవాదాయ భూమిలో భారీఎత్తున అక్రమ కట్టడాల నిర్మాణ పనులు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఇంత జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఉదాసీన వైఖరి సరికాదు. దేవాదాయ భూముల్లో దుశ్చర్యలకు పాల్పడిన అక్రమార్కులను ప్రజలు తరిమికొట్టాలి.

– రెడ్డి శాంతి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

బడ్జెట్ హోటల్‌పై వచ్చే ఆదాయంలో 8 శాతం అరసవల్లి ఆలయానికి ఇచ్చేలా ఒప్పందంతో పర్యాటక శాఖకు అప్పగించిన విషయాన్నీ ధర్మాన గుర్తు చేశారు. ఆ ఒప్పందంలో కానీ, వుడా అప్రూవల్‌లో కానీ లేకపోయినా ఆ దేవస్థాన స్థలంలో భారీ కన్వెన్షన్ హాల్, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి బడ్జెట్ హోటల్‌ను తీసుకున్న ప్రైవేట్ నిర్వాహకులు తెగించారని విమర్శించారు. అసలు వాటికి ఎవ్వరు అనుమతులు ఇచ్చారు? టెండర్లు పిలిచారా? ఆదాయంలో వాటా దేవస్థానానికి చెందుతుందా? అని ప్రశ్నిస్తే పాలకులు, అధికారుల నుంచి మౌనమే సమాధానమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా గగ్గోలు పెట్టినా, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ నోటీసులిచ్చినా తమకు దృష్టికి రాలేదని చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. వారి చేతకానితనం వల్ల రూ.10 విలువైన ప్రజాఆస్తి పరాధీనమైపోతోందన్నారు. ప్రజలకు ఉపయోగపడే టీటీడీ కల్యాణ మండపం నిర్మాణాన్ని గాలికొదిలేసి, ముడుపుల కోసం అక్రమ నిర్మాణాలను ఉదాసీనంగా వదిలేస్తారా? అని ప్రశ్నించారు. ఇవి అక్రమ కట్టడాలేనని జిల్లా కలెక్టరు, దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ అంగీకరించినా ఇప్పటి

అక్రమ కట్టడాలు ఆపేయాలి



దేవాదాయ భూమిలో అక్రమ కట్టడాలు ఆపేయాలి. పాలకులు కదిలేవరకూ పోరాటం చేస్తాం. కన్వెన్షన్ హాల్, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం కేవలం టీడీపీ నాయకులు పర్సంటేజీలు తీసుకోవడానికే పనిచేస్తాయి. వాటిని పడగొట్టిస్తారా? నిర్మాణ పనులు కొనసాగిస్తారా? అనేదీ ప్రజలకు సమాధానం చెప్పండి. ఇప్పటికైనా ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తే మంచిది. లేదంటే తగిన బుద్ధి చెబుతారు.

– తమ్మినేని సీతారాం, వైఎస్సార్‌సీపీ శ్రీకాకుళం జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు

వరకూ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆయా అక్రమ నిర్మాణాలను కూల్చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆ నిర్మాణాలు ఏ స్థాయిలో పూర్తిచేసినా సరే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నేలమట్టం చేస్తామని హెచ్చరించారు.

ఆ దేవుడి స్థలంలో టీటీడీ కల్యాణ మండపం నిర్మించి అరసవల్లి దేవస్థానానికి అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఇక అక్రమ నిర్మాణాలు కొనసాగించవద్దని హెచ్చరికగా ఆ కట్టడం ఎదురుగా ధర్మాన ప్రసాదరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు తమ్మినేని సీతారాం, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి మర్రిమొక్కను నాటారు. ఈ నిరసన కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ వైవీ సూర్యనారాయణ, మాజీ ఉపాధ్యక్షుడు మార్పు ధర్మారావు, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మామిడి శ్రీకాంత్, శ్రీకాకుళం మున్సిపాలిటీ మాజీ చైర్‌పర్సన్ ఎంవీ పద్మావతి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు సిమ్మ రాజశేఖర్, ఎన్ని ధనంజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చల్లా రవి, కేవీఎల్ ప్రసాద్, డీసీఎంఎస్ అధ్యక్షుడు గొండు కృష్ణమూర్తి, పార్టీ నగర అధ్యక్షుడు సాధు వైకుంఠరావు, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ అంధవరపు సూరిబాబు, పార్టీ నేతలు కోణార్క్ శ్రీను, అంబటి శ్రీనివాసరావు, డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, రఫీ, ఊన్న నాగరాజు, టి.కామేశ్వరి, మూకళ్ల తాతబాబు, పీస శ్రీహరి, పీస గోపి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి కళ !

▶మొదటిపేజీ తరువాయి

న్నాయి. ఏటీఎంల్లో కరెన్సీ కొరత, జీఎస్‌టీ ప్రభావం పెద్దగా కనిపించట్లేదు. మరోవైపు ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్ దుకాణాలు కొనుగోలుదారుల్లేక వెలవెలబోతున్నాయి. బంగారం దుకాణాల్లో రద్దీ కూడా అంతంతమాత్రంగానే కనిపిస్తోంది. దీంతో వ్యాపారవర్గాల్లో మిశ్రమ స్పందన కనిపిస్తోంది. వ్యవసాయ రంగంపై ఆధారపడినవారు అత్యధికంగా ఉన్న ఈ జిల్లాలో సంక్రాంతి పండుగ కూడా చాలా ప్రధానమైంది. ఇంటిల్లిపాదీ కొత్తబట్టలు తీసుకోవడం ఆనవాయితీ. అందుకే సం క్రాంతి పండుగకు వస్త్ర వ్యాపారులు కూడా ప్రత్యేక డిస్కౌంట్లు, ఆఫర్లు ప్రకటిస్తుంటారు. గత ఏడాది మాత్రం పెద్దనోట్ల రద్దు ప్రభావం వస్త్ర వ్యాపారంపై తీవ్రంగా పడింది. ప్రజల బ్యాంకు ఖాతాల్లో డబ్బులున్నా డ్రా చేసుకోవడమే కష్టమైపోయింది. చిల్లర సమస్య కూడా కనిపించింది. వ్యాపార లావాదేవీలు డిజిటలైజేషన్ చేయడానికి ఈపోస్ యంత్రాలు పెట్టినప్పటికీ పెద్దగా పనిచేయలేదు. దీంతో వస్త్రవ్యాపారులకు పెద్దగా లాభాలు రాలేదు. సంక్రాంతికి నాలుగైదు రోజులకు ముందే వ్యాపారం ఊపందుకుంది. ఈ తర్వాత కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ ప్రవేశపెట్టిన తర్వాత కూడా అమలు విషయంలో వ్యాపారులు గందరగోళానికి గురయ్యారు. కొనుగోలుదారులకు కూడా అదో పజిల్ అయిపోయింది. వ్యాపారులు ఎంత అదనంగా వేసినా పన్ను అంతేనేమోననే భ్రమ ఇప్పటికీ ఉంది. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కానీ ఈసారి మాత్రం సంక్రాంతి సందడి కాస్త ముందుగానే ప్రారంభమైంది. ముందుగా వెళ్తే నాణ్యమైన, మంచి మోడల్ దుస్తులు లభిస్తాయని, రద్దీ కాస్త తక్కువగా ఉంటుందనే ఉద్దేశంతో ప్రజలు దుకాణాల బాటపట్టారు.

వస్త్ర దుకాణాలు పెరుగుతున్నాయ్...

పూర్వం సంక్రాంతి పండుగ అంటే ఇంట్లో ఒక్కరికి ఒక్క జత మాత్రమే కొత్త బట్టలు తీసుకోవాలని ఎక్కువ కుటుంబాలు భావించేవి. కానీ ఇటీవల కాలంలో దుకాణాల్లో తమకు నచ్చిన దుస్తులు కనిపిస్తే చాలు రెండు మూడు జతలైనా తీసుకోవడానికి యువత ఆసక్తి చూపిస్తున్నారు. వారిని ఆకర్షించేందుకు సియారామ్స్, రేమాండ్స్, క్రోకడైల్, ఏరో, బ్లాక్ బెర్రీ, పాన్ అమెరికా వంటి ప్రముఖ బ్రాండెడ్ సంస్థలన్నీ తమ బ్రాంచీలను శ్రీకాకుళం, రాజాం నగరాల్లో తెరుస్తున్నాయి. సినీతారలతో ప్రారంభోత్సవాలు జరుగుతున్నాయి. అలాగే సీఎంఆర్, ఆర్‌కే, ఎస్ఆర్ వంటి కార్పొరేట్ వ్యాపార సంస్థలు కూడా జిల్లాలో దుకాణాలు ఏర్పాటు చేశాయి. ఒక్క శ్రీకాకుళంలోనే 50 వరకూ పేరున్న వస్త్ర దుకాణాలు ఉన్నాయి. అలాగే చిన్న దుకాణాలు వందకు పైగా ఉన్నాయి. ఇక ఎగ్జిబిషన్లు, ప్రత్యేక కౌంటర్లు కూడా వెలుస్తున్నాయి.

మహిళలే మహారాణులు...

వస్త్రాలు, బంగారు నగల కొనుగోళ్లలో మహిళల అభిరుచినే ప్రధానంగా చేసుకొని వ్యాపారులు సరికొత్త ఆఫర్లు, డిస్కౌంట్లు ప్రకటిస్తున్నారు. ముఖ్యంగా వస్త్ర దుకాణాల్లో 10 నుంచి 30 శాతం వరకూ డిస్కౌంట్లు ఇస్తున్నారు.

కొన్ని చోట్ల బంపర్ డ్రా ద్వారా బహుమతులు ఇస్తున్నారు. తాకిడిని బట్టి గంట, రెండు గంటల డ్రాలు కూడా నిర్వహిస్తున్నారు. ఇవి మహిళలను ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ సంక్రాంతి వ్యాపారం జిల్లాలో వంద కోట్ల రూపాయలకు చేరుతుందని వ్యాపార వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

జి.సిగడాం కేజీబీవీలో కలకలం!



శుక్రవారం అర్ధరాత్రి సమయంలో రాజాం ఆస్పత్రిలో జి.సిగడాం కేజీబీవీ విద్యార్థినులు

▶మొదటిపేజీ తరువాయి

అధికారులు గుర్తించారు. అలాగే గంధం భార్గవి, రౌతు శ్రీదేవి, నక్క భార్గవి, కె అఖిల, కె.లక్ష్మి, డి.పావని, ఆర్.శాంతి విరేచనాలు, వాంతులతో బాధపడుతుండడంతో వీరిని స్థానిక 24 గంటల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వైద్యులు సూజాత, గౌతమిప్రియాంక వైద్యసేవలు అందించారు. కాగా బాలికలు అస్వస్థతకు గురైన సమాచారం తెలుసుకున్న జన్మభూమి జిల్లా నోడల్ అధికారి వసంతకుమారి, జిల్లా వైద్యాధికారి సనపల తిరుపతిరావు, మరో ఇద్దరు వైద్యాధికారు మెండ ప్రవీణ్, నర్సింహమూర్తి కేజీబీవీకి చేరుకున్నారు. బాలికల ఆరోగ్యంపై ఆరా తీశారు. వంటశాల, భవనాల పరిశుభ్రత, బాలికల కోసం సిద్ధం చేసిన ఆహారాన్ని పరిశీలించారు. అస్వస్థతకు గురైన బాలికల వివరాలను ప్రిన్సిపాల్ శిరీషను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీఎంహెచ్‌వో తిరుపతిరావు మాట్లాడుతూ వైరల్ జ్వరాలతో బాధపడుతున్న వారితో మిగిలిన విద్యార్థినులు కలిసి ఉండడంతో ఈ పరిస్థితి నెలకొందన్నారు. పిల్లలు తీసుకున్న ఆహారం కలుషితం కాలేని స్పష్టం చేశారు. విద్యార్థినులకు ఇస్తున్న వేడినీరు, వేడి భోజనాలు, వసతి అన్నీ బాగానే ఉన్నాయని వెల్లడించారు.


ఎస్‌ఓ, ఏఎన్ఎం సస్పెన్షన్

కేజీబీవీ విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో దీనికి బాధ్యులుగా జి.సిగడాం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పి.శిరీష, ఏఎన్ఎం ఎస్.కుమారిలను గుర్తిస్తూ ఆర్వీఎం పీఓ త్రినాథరావు శుక్రవారం రాత్రి స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న 21 మంది విద్యార్థినులను రాజాం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

కేజీబీవీని సందర్శించిన జీసీడీవో

జి.సిగడాం: బాలికలు అస్వస్థతకు గురైన సమాచారం తెలుసుకున్న రాష్ట్ర బాలికల అభివృద్ధి అధికారి(జీసీడీవో) గీత కేజీబీవీని సందర్శించారు. పరిస్థితిపై ఆరా తీశారు. ఘటనకు ఫుడ్ పాయిజనే కారణమని భావిస్తున్నారు.

ప్రస్తుతం ముగ్గురు బాలికలకు మాత్రమే వైరల్ జ్వరాలతో ఉన్నారన్నారు. అస్వస్థతకు గురైన బాలికలకు ఎటువంటి ప్రమాదం లేదని వివరించారు. జ్వరంతో బాధపడుతున్న ముగ్గురికీ మెరుగైన వైద్యం అందించడానికి డాక్టర్ సుజాత, గౌతమి, ప్రియాంక, ఎన్ఎన్ఎంలు, పద్మావతి, శాంతిలను అందుబాటులో ఉంచామన్నారు.



ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న జిల్లా నోడల్ అధికారి వసంతకుమారి, డీఎంహెచ్‌వో తిరుపతిరావు

ఆస్తి వివాదం ఆ కుటుంబంలో అంతులేని విషాదాన్ని మిగిల్చింది. తండ్రీ కొడుకుల మధ్య వివాదం చిలికి చిలికి చివరకు ఆ కుటుంబాన్ని రోడ్డున పడేలా చేసింది. క్షణికావేశంలో కొడుకును హతమార్చిన తండ్రి పశ్చాత్తాపంతో కుమిలిపోయాడు. కన్న కొడుకును తానే కడతేర్చాననే బాధను భరించలేక కృంగిపోయి చివరకు సబ్‌జైల్‌లోనే గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఈ ఘటన జిల్లాలో చర్చనీయాంశమయింది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలావున్నాయి.


సీతంనాయుడు (ఫైల్)

పాలకొండ ఏరియా ఆస్పత్రిలో సీతంనాయుడు మృతదేహం


క్షణికావేశం... కన్నీరే మిగిల్చింది

- కొడుకును హత్య చేసి మనోవేదనకు గురైన తండ్రి
- సబ్‌జైలులో నిందితుడు సీతంనాయుడు మృతి
- గుండెపోటుతో ప్రాణాలు విడిచిన రిమాండ్ ఖైదీ

పాలకొండ రూరల్/పాలకొండ:

రాజాం పట్టణంలో నవ్యనగర్ కాలనీకి చెందిన కలిపిండి సీతంనాయుడు అనుమానాస్పదంగా మృతి చెందాడు. పాలకొండ సబ్‌జైలులో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆస్తివివాదం కారణంగా గత నెల 28న తన స్వగృహంలో నిద్రిస్తున్న కన్న కుమారుడు శ్రీకాంత్ నాయుడును సీతంనాయుడు కత్తితో నరికాడు. ఈ ఘటనలో శ్రీకాంత్‌నాయుడు మరణించాడు. దీంతో నిందితుడు సీతంనాయుడును పోలీసులు అదుపులోకి తీసుకుని రాజాం కోర్టులో హాజరుపర్చగా ఆయనకు రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. రిమాండ్‌లో భాగంగా ఈ నెల 1న సీతంనాయుడును పాలకొండ సబ్‌జైల్‌కు తరలించారు. ఈ క్రమంలో సబ్‌జైల్లో ఉన్న సీతంనాయుడు ఆ రోజు నుంచి మనోవేదనతో ఉన్నట్టు జైలు సిబ్బంది చెబుతున్నారు. సక్రమంగా భోజనం చేయకపోవటంతో పాటు చనిపోయిన కుమారుడిని తలచుకొని మథనపడుతుండేవాడని తోటి ముద్దాయిలు చెబుతున్నారు. ఈ క్రమంలో సీతంనాయుడు ఆరోగ్యం దెబ్బతిని శ్వాస సంబంధిత వ్యాధికి గురయ్యాడు. దీంతో ఈ నెల 4వ తేదీ గురువారం జైలు సూపరింటెండెంట్ వి.వెంకటరమణ తన సిబ్బందితో కలిసి పాలకొండ ఏరియా ఆస్పత్రికి తీసుకువెళ్లి వైద్యసేవలు చేయించి తిరిగి జైలుకు తీసుకొచ్చారు. అక్కడ కూడా సీతంనాయుడు తన అనారోగ్యానికి కారణం నేరం చేశానన్న మనోవేదనేనని చెప్పినట్టు వైద్యులు అంటున్నారు. అయితే ఇదే రోజు రాత్రి సబ్‌జైలులో తీవ్ర అస్వస్థతకు గురికావటంతో మళ్లీ అర్ధరాత్రి స్థానిక ఆస్పత్రికి తీసుకువెళ్లినట్టు జైలు సూపరింటెండెంట్ తెలిపారు. అప్పటికే అతను మృతిచెందినట్టు వైద్యులు నిర్ధారించారు.


మార్చురీ గదివద్ద పంచనామా చేస్తున్న సమయంలో పోలీసు, అధికారుల బృందం

నివేదిక ఆధారంగానే బాధ్యులపై చర్యలు

శ్రీకాకుళం సిటీ: పాలకొండ సబ్ జైలులో రిమాండ్ ఖైదీ కలిపిండి సీతంనాయుడు మృతి ఘటనపై దర్యాప్తు చేపడుతున్నామని జిల్లా సబ్‌జైళ్లల సూపరింటెండెంట్(పర్యవేక్షణాధికారి) బి.వీరన్న తెలిపారు. నివేదిక ఆధారంగానే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మృతిపై అనుమానాలు

ఇదిలా ఉంటే సీతంనాయుడు మృతిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈయన గుండెపోటుతో చనిపోయారా లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడా అన్న అనుమాలు శుక్రవారం అంతా చక్కర్లుకొట్టాయి. పోస్టుమార్టం నివేదిక అందితే తప్ప పూర్తిస్థాయి వాస్తవాలు చెప్పలేమని వైద్యులు పేర్కొంటున్నారు.

సాయంత్రానికి చేరుకున్న భార్య

సీతంనాయుడు మృతదేహం ఆస్పత్రి మార్చురీలో ఒంటరిగా మిగిలింది. చనిపోయిన విషయాన్ని కుటుంబసభ్యులకు తెలియజేసినప్పటికీ వారెవరు సాయంత్రం వరకు మృతదేహం వద్దకు వచ్చేందుకు అంగీకరించలేదు. దీంతో అటు పోలీసులు, ఇటు జైలు సిబ్బంది తర్జనభర్జన పడ్డారు. ఎట్టకేలకు శుక్రవారం సాయంత్రం మృతుని భార్య సరోజిని రావటంతో పాలకొండ న్యాయస్థానం ఇన్‌చార్జి న్యాయమూర్తి కిరణ్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి.స్వరూపారాణి, ఆర్డీవో రెడ్డి గున్నయ్య, సీఐ సూరినాయుడు సమక్షంలో శవపంచనామా పూర్తిచేసి పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగిస్తామని అధికారులు పేర్కొన్నారు.

అసలు ఏం జరిగింది

- సీతంనాయుడు మృతిపై రాజాంలో చర్చ
- స్తబ్ధతగా మృతుని కుటుంబీకులు

రాజాం సిటీ: కన్న కొడుకునే కడతేర్చిన ఓ తండ్రి కథ కాటికి చేరింది. ఊహించని విధంగా కుమారుడిని చంపిన తండ్రి పోలీసులకు లొంగిపోగా, అతడు సబ్ జైలులో ఉంటుండగానే ఆకస్మికంగా మృతిచెందడం చర్చనీయాంశంగా మారింది. కుమారుడు శ్రీకాంత్‌నాయుడును హతమార్చిన తండ్రి కలిపిండి సీతంనాయుడును దర్యాప్తు అనంతరం పాలకొండ డీఎస్పీ స్వరూపారాణి, రాజాం టౌన్ సీఐ ఎన్.వేణుగోపాలనాయుడు పాలకొండ సబ్‌జైలుకు తరలించారు. అక్కడ ఉంటుండగానే సీతంనాయుడు గురువారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతిచెందినట్టు పోలీసు వర్గాలు రాజాంలోని ఆయన కుటుంబీకులకు సమాచారం అందించాయి. ఈ విషయం ఒక్కసారిగా రాజాంలో సంచలనంగా మారింది. వారం రోజుల క్రితమే తన కొడుకును చంపినందుకు ఆ తండ్రిని అందరూ శాపనార్థాలు పెట్టారు. ఇంతలోనే అతడు కూడా మరణించాడని తెలియగానే అయ్యో అంటూ నిట్టూర్చారు. కొడుకునే కడతేర్చిన తండ్రి ఇలా ఆకస్మికంగా ఎలా మృతిచెంది ఉంటాడనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ తండ్రీకొడుకుల మరణం వెనుక బయటపడని వాస్తవాలేవో దాగివున్నాయని పలువురు అనుమానిస్తున్నారు. మరోవైపు రాజాంలో నవ్యనగర్‌లో నివాసం ఉంటున్న సీతంనాయుడు భార్య సరోజిని శుక్రవారం ఇంటివద్ద లేదు. మధ్యాహ్నం ఇంటికి చేరుకున్న ఆమె భర్త మరణవార్త తెలిసిన తర్వాత కూడా స్తబ్ధతగా గడిపింది. అనంతరం కుటుంబీకుల సాయంతో పాలకొండ చేరుకుంది. వీరి కుమార్తె సుహాసిని మాత్రం ఇంటి వద్దే ఉండిపోయింది. ఏది ఏమైనా వారం రోజుల వ్యవధిలో తండ్రీ కొడుకుల మృతి రాజాంలో చర్చనీయాంశంకాగా, పండగ సమీపిస్తున్న తరుణంలో ఇటువంటి ఘటన ఆ కుటుంబానికి తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఇద్దరు పెద్ద దిక్కుగా ఉండే ఈ కుటుంబం ఒక్కసారిగా మగదిక్కులేనిదిగా మారిపోయింది. కుమార్తె వివాహం నిమిత్తం చెలరేగిన వివాదం చివరకు తండ్రీకొడుకుల మరణంతో ముగిసింది.

ఫిబ్రవరి 5కి లక్ష్మీపేట కేసు వాయిదా

వంగర: మండల పరిధి లక్ష్మీపేట కేసు ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేశారు. లక్ష్మీపేట ప్రత్యేక న్యాయస్థానంలో శుక్రవారం జడ్జి ఎస్.గోపాల కృష్ణ కేసు విచారణ చేపట్టారు. అనంతరం కేసును వాయిదా వేశారు. 60 మంది నిందితులు హాజరు కాగా 18 మంది గైర్హాజరయ్యారు. ఇద్దరు మృతి చెందారు. ఇరువర్గాలకు చెందిన న్యాయవాదులు వాన కృష్ణచంద్, నాగమల్లేశ్వరరావు కోర్టులో వాదనలు చేశారు. సీఐడీ విభాగం డీఎస్పీ పి.మోహనరావు, సీఐ వీరకుమార్, ఎస్సైలు కోట వెంకటేష్, చిరంజీవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం


ఘటనా స్థలంలో సింహాచలం మృతదేహం

ఆమదాలవలస: మున్సిపాలిటీ పరిధి చింతాడ గ్రామం సమీపంలో ఆమదాలవలస–శ్రీకాకుళం రహదారిపై శుక్రవారం రాత్రి రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మున్సిపాలిటీ పరిధి 19వ వార్డు పాత ఆమదాలవలస గ్రామానికి చెంది న కర్రి సింహాచలం(40) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఇతడు చింతాడ గ్రామం నుంచి ఆమదాలవలస గ్రామానికి నడిచి వస్తుండగా శ్రీకాకుళం నుంచి పాలకొండ వైపు వెళుతున్న ఆర్టీసీ(లీజు) బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో సింహాచలం తలకు బలమైన గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108కి ఫోన్ చేసినా సుమారు 45 నిమిషాలు గడచినా వాహనం చేరుకోలేదు. దీంతో కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ఆయన మృతి చెందాడు. మృతుడు శ్రీకాకుళంలోని విశాఖ డెయిరీలో పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య భారతి, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సింహాచలం మృతితో భార్య, పిల్లలు రోదిస్తున్న తీరు స్థానికులను కలచివేసింది. కుటుంబ యజమాని మృతి చెందడంతో ఆ కుటుం బానికి దిక్కు లేకుండా పోయింది. ఈ ఘటనపై శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయాల్సి ఉందని ఆమదాలవలస ఎస్‌ఐ వాసుదేవరావు తెలిపారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

టెక్కలి రూరల్: మండలంలోని బంజీరుపేట గ్రామానికి చెందిన డి.వంసతరావు అనే వ్యక్తి శుక్రవారం తన ఇంట్లో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం... వంసతరావు తన కుటుంబంలో వచ్చిన చిన్నపాటి గొడవలు కారణంగా మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన స్థానికులు బాధితుడిని 108 సహాయంతో టెక్కలి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వైద్యుడు శేఖర్‌ప్రసాద్ వైద్యపరీక్షలు నిర్వహించాడు. పరిస్థితి విషమంగా ఉండటంతో శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఈ ఘటనపై టెక్కలి పోలీసులు కేసు నమోదు చేశారు.

భవిష్యం

మేషం: ముఖ్య నిర్ణయాలలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. అనుకోని ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దైవ దర్శనాలు చేసుకుంటారు. వృత్తి, వ్యాపారాలు మందగిస్తాయి.

వృషభం: పనుల్లో స్వల్ప అవరోధాలు. ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆరోగ్య భంగం. రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశ.



మిథునం: బాకీలు వసూలు అవుతాయి. ఆలయాలు సందర్శిస్తారు. పరిచయాలు పెరుగుతాయి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: కుటుంబ సమస్యలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: అప్రయత్న కార్యసిద్ధి. పోటీపరీక్షల్లో విజయం. ఆప్తుల నుంచి ఆహ్వానాలు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితులు.

కన్య: కొత్త రుణాలు చేస్తారు. దూర ప్రయాణాలు చేసే అవకాశం ఉంది. ఆరోగ్య భంగం. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిళ్లు.

తుల: ఉద్యోగయత్నాలు కలసివస్తాయి. సంఘంలో గౌరవం. కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. వృత్తి, వ్యాపారాలు సజావుగా కొనసాగుతాయి.

వృశ్చికం: నూతన ఉద్యోగ యోగం. ముఖ్య నిర్ణయాలు. మీ ఆశయాలు నెరవేరతాయి. స్థిరాస్తి లాభం. వ్యాపారులకు ఊహించని లాభాలు. ఉద్యోగులకు ప్రమోషన్లు.

ధనుస్సు: శ్రమకు ఫలితం కనిపించదు. ఉద్యోగ యత్నాలు నిరాశ కలిగిస్తాయి. ముఖ్యమైన పనులు ముందుకు సాగవు. వ్యాపార, ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి.

మకరం: బంధువుల నుంచి సమస్యలు. ఆర్థిక ఇబ్బందులు. ప్రయాణాలు వాయిదా వేస్తారు. వ్యాపారాలలో గందరగోళం. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

కుంభం: కొత్త మిత్రులు పరిచయం అవుతారు. శుభవార్తలు అందుతాయి. వ్యవహారాలలో అనుకూలత. సంఘంలో గౌరవం పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు అధిగమిస్తారు.

మీనం: విద్యార్థులు శుభవార్తలు అందుకునే అవకాశం ఉంది. వ్యవహార విజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. దైవ దర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

సేవలు

సోమవారం	మంగళవారం	బుధవారం	గురువారం	శుక్రవారం	శనివారం	ఆదివారం
సంస్కృతి	రైల్వే	ప్రజావసరాలు	మనకోసం	లైఫ్ స్టైల్	షాపింగ్	రవాణా

శ్రీకాకుళంలోని వస్త్ర దుకాణాల ఫోన్ నంబర్లు

జేకే సిల్క్స్	9440197300	మెగా ఫ్యాషన్	9246636814
సౌభాగ్య సిల్క్స్	9392959413	రైమండ్స్	9390620217
ఫ్యాషన్ లైఫ్	9550745192	రాజాసిల్క్ ప్యాలస్	9441260139
సిటీ షాపింగ్ మాల్	9440105579	ఆరెంజ్ ఫ్యాషన్స్	9866169779
కలర్స్	9849962757	రాజమండ్రి కట్‌పీస్	9247127639
లార్వెన్స్	9866082159	సిటీ స్టైల్	9440192762
లక్కీ ఫ్యాషన్స్	9505533663	కోణార్క్ ఫ్యామిలీ రెడీమేడ్స్	9848098647
ఊర్వసి సిల్క్స్	9440196711	జీన్స్ పార్క్	9490762551
ఆర్.కె.రెడీమేడ్స్	9440255260	రాధా కట్‌పీస్	9440513767
అంబికా క్లాత్స్	9493043784	దివ్య టెక్స్‌టైల్స్	9440149973
ఆదిత్య మేచింగ్స్	9441729954	రాఘవేంద్ర టెక్స్ టైల్స్	9440315969
శివమ్ గార్మెట్స్	9391501144	అంధవరపు సత్యనారాయణ అండ్ సన్స్	9390016937
మమ్మీ డాడీ	9441899550		
సిటీ సెంట్రల్	9440289349		

జ్యూయలరీ షాపుల ఫోన్ నంబర్లు

కామేశ్వరి కాంతి జ్యూయలరీ	08942222126	సాయికృష్ణ జ్యూయలరీ	9440733757
సాయినాథ్ గోల్డ్	9849123468	కీర్తన జ్యూయలరీ	9949900717
సాయితేజ జ్యూయలరీ	9959439859	సాయిచంద్ర జ్యూయలరీ	9866172663
సూర్య జ్యూయలరీ	9440828356	షిర్డీసాయి జ్యూయలరీ	9441032491
కామేశ్వరి జ్యూయలరీ	08942227222	బ్రహ్మజీ జ్యూయలరీ	9849770713
ఖజానా జ్యూయలరీ	08942223334	నాయుడు జ్యూయలరీ	9440315557
తమ్మిన అప్పలరాజు సన్స్	08942222251	సాయినాయుడు జ్యూయలరీ	9440759570
పేర్ల సాంబమూర్తి జ్యూయలరీ	9848113918	సాయినాథ్ జ్యూయలరీ	9949900567
పేర్ల ఉమాశంకర్ జ్యూయలరీ	9440195951	కోణార్క్ జ్యూయలరీ	9848098648
పేర్ల బాలాజీ జ్యూయలరీ	9440195095	ఎస్ఎస్ జ్యూయలరీ	9848294796
పీ.జీ.ఆర్ జ్యూయలరీ	9949900459	సత్య జ్యూయలరీ	9440255299
రామా జ్యూయలరీ	9848254260	సౌందర్య జ్యూయలరీ	9440550575
ఎమ్.పీ.సీ జ్యూయలరీ	9985359328	బాలాజీ జ్యూయలరీ	9492421512
పేర్ల వాసుదేవరావు జ్యూయలరీ	9491815134	పైడితల్లి జ్యూయలరీ	9440315558

తిరుమల సమాచారం



తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 15 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్ర దీపాలంకరణ –ఖాళీ లేవు
వసంతోత్సవం –ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

ఆదిత్యుని సమాచారం



- అరసవల్లి శ్రీసూర్య నారాయణస్వామికి శనివారం తెల్లవారి జామున 4 గంటలకు సుప్రభాతసేవ. అనంతరం ఉషః కాలర్చన మంత్రపుష్పం, బాల భోగం, నిత్యపూజలు.
- 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం, నిత్య ప్రసాదం పంపిణీ. • 11 గంటల వరకు నవగ్రహ మండపంలో శనీశ్వరునికి, నవగ్రహాలకు అష్ట మూలికా తైలాభిషేకం, క్షీరాభిషేకం.
- 7 నుంచి 11 గంటల వరకు సూర్యనమస్కారాల సేవ. • 8:30 నుంచి 11 గంటల వరకు అష్టోత్తర శతనామ పూజలు. • స్వామివారి క్షేత్ర పాలకులైన రామలింగేశ్వరస్వామికి యాకవార రుద్రాభిషేకాలు. స్వామివారి పంచాయతన దేవతలలో ఒకరైన శ్రీలక్ష్మీనర్సింహస్వామికి చందన సేవ, పుష్పాలంకరణసేవ, ప్రత్యేకపూజలు.
- మధ్యాహ్నం 12 గంటలకు నిత్య అన్నదానం.
- 2 నుంచి 3:30 గంటల వరకు స్వామివారికి పవళింపుసేవ. • 6 గంటలకు మంగళహారతి.
- రాత్రి 7:30 గంటలకు ఏకాంతసేవ.
- 8 గంటలకు పవళింపుసేవ.

శ్రీముఖలింగం సమాచారం



- శ్రీముఖలింగేశ్వరునికి శనివారం ఉదయం ఐదు గంటలకు సుప్రభాతసేవ, అనంతరం లోక కల్యాణార్థం ఆలయ ధర్మకర్త పర్లాఖిముండి రాజావారి పేరిట ఏకవారాభిషేకం.
- విష్ణుమూర్తికి సహస్రనామాలతో పూజలు
- 12:30 గంటలకు రాజావారి అన్నభోగం.
- ఒంటిగంట నుంచి రెండు వరకూ కవాటు బంధనం. • 2 గంటల నుంచి సర్వదర్శనాలు
- సాయంత్రం 5:30 గంటలకు పూజలు, నీరాజనం, మంత్రపుష్పం.
- అనంతరం స్వామివారికి క్షీరాన్న భోగం.

సింహాచలం సమాచారం



- ఉదయం 4 గంటలకు సుప్రభాత సేవ, 5 గంటలకు ఆరాధన • ఉదయం 7 నుంచి దర్శనాలుప్రారంభం • ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.15 వరకు రాజభోగం(దర్శనాలు నిలుపుదల) • మధ్యాహ్నం 12.15 నుంచి 2.30 వరకు దర్శనాలు • మధ్యాహ్నం 2.30 నుంచి 3 వరకు విరామం• మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 వరకు దర్శనాలు • రాత్రి 7 నుంచి 8.30 వరకు ఆరాధన • రాత్రి 8.30 నుంచి 9 వరకు దర్శనాలు **గమనిక :** రోజూ ఉదయం సుప్రభాత సేవలో పాల్గొనే భక్తులు రూ.100 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. ఉదయం, రాత్రి జరిగే ఆరాధన సేవల్లో పాల్గొనే భక్తులు రూ.200 టికెట్ తీసుకుని పాల్గొనవచ్చు. అంతరాల యంలో అష్టోత్తర పూజలో రూ.200 టికెట్ (కపుల్) తీసుకుని పాల్గొనవచ్చు. ప్రతి గు రువారం జరిగే స్వర్ణపుష్పార్చ నకు భక్తులు రూ. 1,116 టికె ట్ తీసుకుని పాల్గొనవచ్చు.

శ్రీకూర్మం సమాచారం



- శ్రీకూర్మనాథాలయంలో శనివారం పూజా ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాభోదిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం • మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం • రాత్రి 7 కు నిత్యతిరువారాధన, మంగళాశాసనం • రాత్రి 8 గంటలకు పవళింపుసేవ

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	30,760–00
బంగారం(22సి. 10గ్రా.)	28,200–00
వెండి (కిలో)	39,500–00

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు (100 గుడ్లు)	
విశాఖపట్నం	రూ. 400.00
విజయనగరం	రూ. 404.00
శ్రీకాకుళం	రూ. 404.00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
₹ 100	₹155	₹ 175

శ్రీకాకుళం వాతావరణం

గరిష్టం	కనిష్టం
27.7°	15.5°

నేడు: తేలికపాటి గాలులు వీస్తాయి. ఉదయం చల్లగా ఉంటుంది. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలంగా ఉంటుంది. గరిష్టం 29డి. కనిష్టం: 16డి.

రేపు : గాలులు వీయవచ్చు. ఉదయం చలిగా ఉండవచ్చు. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం 30డి. కనిష్టం: 16డి.

సోమవారం: బలమైన గాలులు వీయవచ్చు. ఉదయం చలిగా ఉండవచ్చు. మధ్యాహ్నం పొడిగా, సాయంత్రం నిర్మలం కావచ్చు. గరిష్టం: 28డి. కనిష్టం : 15డి.

బుల్లితెర


W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.08.00 న్యూస్ ఫీచర్
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.30 న్యూస్ ఫీచర్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.12.00 మూవీ మ్యాటర్స్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.00 రీజనల్ న్యూస్
రా.08.00 సాక్షి న్యూస్
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యాక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్

టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సిరి సిరి మువ్వ
ఉ.09.30 సీతాకోకచిలుక
మ.12.00 రణధీర
సా.06.00 పెళ్లాంతో పనేంటి
రా.09.00 అదృష్టం




మూవీస్ నౌ
ఉ.10.20 శాన్ ఆండ్రియాస్
మ.12.35 క్యాసినో రాయల్
మ.03.30 ద యాక్సిడెంటల్ స్పై
సా.05.15 ఎపిక్ మూవీ
రా.09.00 జర్నీ 2



హెచ్‌బీవో
ఉ.07.28 ఆల్మోస్ట్ హీరోస్
ఉ.10.41 కొల్లాటరల్ బ్యూటీ
మ.12.27 ద డార్క్ నైట్ రైజెస్
సా.05.16 పుస్ ఇన్ బూట్స్
రా.09.00 ద కంజ్యూరింగ్



స్టార్ మూవీస్
ఉ.06.08 హోటల్ ట్రాన్సిల్వేనియా
ఉ.07.55 బేబీస్ డే ఔట్
మ.01.52 డాక్టర్ స్ట్రేంజ్
సా.04.11 చైనీస్ జోడియాక్
రా.09.00 థోర్ 2: ద డార్క్ వరల్డ్



మా మూవీస్
ఉ.09.30 దడ
మ.12.00 సాహసం
మ.03.00 రక్షణ
సా.06.00 మన్మథుడు
రా.09.00 ఊకొడతారా ఉలిక్కిపడతారా



జీ సినిమా
ఉ.04.45 బాంబే టు బ్యాంకాక్
ఉ.08.14 శివలింగ
ఉ.11.08 తారే జమీన్ పర్
మ.02.28 బాఘీ
రా.11.44 ఖేల్ పవర్ కా

అక్రమ కట్టడాలపై నిరసన ర్యాలీ

శ్రీకాకుళం అర్బన్: అరసవల్లి సూర్యనారాయణస్వామి దేవాలయ భూముల్లో అక్రమంగా నిర్మిస్తున్న కల్యాణ మండపం విషయంలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ ధర్మాన ప్రసాధరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ర్యాలీ విజయవంతమైంది. అరసవల్లిలోని బడ్జెట్ హోటల్‌కు ఆనుకుని అక్రమంగా నిర్మిస్తున్న కన్వెన్షన్‌హాల్ పనులను నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బడ్జెట్ హోటల్‌కు ఆనుకుని కడుతున్న అక్రమ నిర్మాణాల వ్యవహారంపై ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, మంత్రులు అచ్చెన్నాయుడు, కళావెంకటరావులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో అర్థం కావడం లేదన్నారు.

ఇటీవలే శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించారని, ఈ సందర్భంగా జరిగిన సభలో ఇచ్ఛాపురం అభివృద్ధికి రూ. 40కోట్లు ప్రకటించారని, గతంలోనూ ఇలాగే శ్రీకాకుళంలో చెప్పి చేతులెత్తేశారని గుర్తు చేశారు. జిల్లాకే తలమానికంగా నిలచిన కోడి రామ్మూర్తి స్టేడియాన్ని పడగొట్టి మూడేళ్లయినా కట్టలేకపోయారని విమర్శించారు.

పోలీసుల అత్యుత్సాహం

అరసవల్లిలో బడ్జెట్ హోటల్‌కు ఆనుకుని అక్రమంగా నిర్మితమవుతున్న కల్యాణ మండపంపై నిరసన తెలియజేయడానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. అయితే ఈ ర్యాలీ ప్రారంభం నుంచి పోలీసులు అత్యుత్సాహం చూపుతూ ర్యాలీని ఆద్యంతం అనుసరించారు. పార్టీ కార్యాలయం వద్ద, బడ్జెట్ హోటల్ వద్ద పోలీసుల హడావుడి కనిపించింది. వాస్తవ పరిస్థితులను తెలియజేసేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ర్యాలీ, నిరసన ప్రదర్శనకు పోలీసుల హంగామా ఏమిటని పలువురు ప్రశ్నించారు. శ్రీకాకుళం డీఎస్పీ వి.భీమారావు నేతృత్వంలో సీఐలు తిరుపతి, నవీన్‌కుమార్, ప్రసాద్‌లతోపాటు శ్రీకాకుళం సబ్‌డివిజన్ పరిధిలో ఎస్సైలు, పోలీస్ బందోబస్తు నిర్వహించడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

కార్యక్రమానికి ముందుగా పార్టీ శ్రేణులు నిర్వహించిన ర్యాలీ ముందుగా పార్టీ కార్యాలయం నుంచి బయలుదేరి జీటీరోడ్, పొట్టిశ్రీరాములు కూడలి, అరసవల్లి కూడలి మీదుగా కల్యాణ మండపం వద్దకు చేరుకుంది. కార్యక్రమంలో పార్టీ నేతలు గొండు రఘురాం, మూకళ్ళ తాతబాబు, తమ్మినేని చిరంజీవినాగ్, చిట్టి జనార్ధనరావు, నక్క రామరాజు, ఎం.వి.స్వరూప్, పీస గోపి, బరాటం నాగేశ్వరరావు, ముంజేటి కృష్ణమూర్తి, శిమ్మ వెంకట్రావు, బలగ పండరీనాద్, తెలుగు సూర్యనారాయణ, పసగడ రామకృష్ణ, మండవిల్లి రవి, జె.ఎం.శ్రీనివాస్, అబ్దుల్ రెహమాన్, పైడి నిర్మల్‌కుమార్, సిరాజుద్దీన్, బహదూర్ జానీ, కర్నేని హరి, బైరి మురళి, కోరాడ రమేష్, తోట తారక్, పడపాన సుగుణారెడ్డి, ఎన్.విజయ, కూన వాసుదేవరావు, అప్పలాచారి, గుడ్ల మల్లేశ్వరరావు, గుడ్ల దామోదరరావు, తంగుడు నాగేశ్వరరావు, ఆబోతుల రామ్మోహనరావు, గేదెల రఘు, రఘుపాత్రుని చిరంజీవి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రికెట్ నెట్స్‌కు మరమ్మతులు

శ్రీకాకుళం న్యూకాలనీ: క్రికెట్ నెట్స్ మరమ్మతులకు క్రికెట్ సంఘ ఎట్టకేలకు స్పందించింది. క్రికెట్ నెట్స్ సమస్యలపై సాక్షి ఇటీవలే వార్తా కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. శ్రీకాకుళం జిల్లా బాలురు,బాలికల క్రికెట్ అసోసియేషన్ (ఎస్‌డీబీజీసీఏ) ప్రధాన కార్యదర్శి జె.వి.భాస్కరరావు నెట్స్ పనులు నిర్వహించేందుకు ముందుకొచ్చారు. గత కొద్ది నెలలగా క్రికెట్ నెట్స్‌కు ఉన్న ఇనుప పైపులు మరమ్మతులకు గురవడంతోపాటు రంధ్రాలుపడ్డాయి. దీంతో క్రికెటర్లు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సీనియర్ క్రికెటర్లతోపాటు క్రీడాకారుల తల్లిదండ్రుల నుంచి విమర్శలు వెల్లువుతున్న నేపథ్యంలో క్రికెట్ సంఘ ప్రతినిధులు స్పం దించి మరమ్మతులు చేపడుతున్నారు. కార్యాలయ సిబ్బంది మల్లి ఖార్జున్, క్యూరేటర్ శరత్ పనులు నిర్వహిస్తున్నారు. భాస్కరరావు పనులను పర్యవేక్షిస్తున్నారు.

‘ఉపాధి పనుల వద్ద బోర్డులు తప్పనిసరి’

గార: మండలంలో గత ఏడాది జరిగిన ఉపాధి హామీ పనుల వద్ద తప్పనిసరిగా బోర్డులు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ పక్కి కాంతారావు అన్నారు. శుక్రవారం శిమ్మపేటలో తయారుచేసిన వివిధ రకాలైన బోర్డులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ అన్ని పనుల వద్ద పూర్తి వివరాలతో బోర్డులు ఏర్పాటు బాధ్యత ఫీల్డు అసిస్టెంట్లదేనన్నారు. ఇప్పటికే 265 బోర్డులు తయారు అయ్యాయని జేఈ నారంనాయుడు ఎంపీడీవోకు వివరించారు. ఈ పరిశీలనలో ఎఫ్ఏ విజయ్, శిమ్మ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

శ్రీకాకుళం రూరల్: ప్రతీ ఒక్కరూ స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని కలెక్టర్ కె.ధనంజయరెడ్డి పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద 155వ జయంత్యుత్సవాల నేపథ్యంలో జాతీయ యువజన వారోత్సవాల నిర్వాహణ కమిటీ సారథ్యంలో శుక్రవారం వివేకభేరి వార్షిక క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సురంగి మోహన్‌రావు, నటుకుల మోహన్, జామి భీమశంకర్ పాల్గొన్నారు.

అత్యవసర సేవలపై అవగాహన

శ్రీకాకుళం సిటీ: ప్రమాదాల్లో క్షతగాత్రులకు అత్యవసర సేవలు అందించడం ద్వారా ఎందరో ప్రాణాలను కాపాడవచ్చని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. నగరంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పీఎస్ఎన్ఎంహెచ్ స్కూల్‌లో ప్రథమ చికిత్సలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రహదారి ప్రమాదాల్లో బాధితులకు అందించాల్సిన వైద్య సేవలు, ఆరోగ్య భద్రత తదితర అంశాలను వివరించారు.

రథసప్తమి ఏర్పాట్ల పర్యవేక్షణ

అరసవల్లి: రథసప్తమి ఉత్సవం సందర్భంగా అరసవల్లి ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న పలు ఏర్పాట్లను డీఎస్పీలు భీమారావు, పెంటారావులు శుక్రవారం పర్యవేక్షించారు. ఈనెల 24న ఉత్సవం జరుగనున్న నేపథ్యంలో గత ఇబ్బందులు పునరావృతం కాకుండా భక్తులు ప్రశాంతంగా దర్శనాలు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆలయ ప్రాంగణంలోనూ, ఇంద్రపుష్కరిణి చుట్టూ ఆలయానికి సంబంధించిన ఐరన్ బారికేడ్లను కొత్తగా ఏర్పాట్లు చేయడంపై పోలీసు అధి కారులు సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే భక్తులు ప్రత్యేకంగా బాక్సుల్లో ఉండేలా చేయడంతో బా రులుగా రోడ్లపై నిలబడటం తగ్గుతుందని, ఈ దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ శ్యామలాదేవి మాట్లాడుతూ ఏర్పాట్ల తీరు, కేశఖండన శాలకు వచ్చి వెళ్లే భక్తులు, సాధారణ దర్శనాలకు రానున్న భక్తుల మార్గాలను డీఎస్పీలకు వివరించారు. ట్రాఫిక్ నియంత్రణకు ఈసారి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తామని డీఎస్పీ పెంటారావు తెలిపారు. వీరి వెంట ప్రధాన అర్చకుడు ఇప్పిలి శంకరశర్మ, సహాయ ఇంజినీర్ విస్సు, సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.ప్రసాదరావు, ఎస్సై చిన్నంనాయుడు తదితరులున్నారు.


ఆలయం వద్ద ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న డీఎస్పీలు భీమారావు, పెంటారావులు

జన్మభూమిలో మరోసారి..!

- అందని కొత్త రేషన్ కార్డులు
- కొందరికే పింఛన్లు మంజూరు చేస్తారంటూ టీడీపీ నాయకుల ప్రచారం
- అయోమయంలో లబ్ధిదారులు

గార:

జన్మభూమి- మా ఊరు కార్యక్రమం అంటే రేషన్‌కార్డులు, పింఛన్లు అందిస్తారన్న ఆశ లబ్ధిదారులకు ఇప్పటివరకు ఉండగా కార్యక్రమం మొదలైనా కొత్త కార్డుల మంజూరు లేకపోవడంతో ఆయా మరోసారి వారికి నిరాశ మిగిలింది. మండలంలో ఈ నెల 2నుంచి జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రభుత్వం లబ్ధిదారులకు ఇస్తామన్న రేషన్‌కార్డులు, పింఛన్లు ఇవ్వకపోవడంపై వారంతా ఆందోళన చెందుతున్నారు,

దరఖాస్తులు 492... మంజూరైనవి 50

డిసెంబరు నెల మొదటి నుంచి రేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్లో తమ కుటుంబ ఫొటోలతో దరఖాస్తు చేశారు. గత నెల రోజులుగా 492 మంది కార్డుల కోసం దరఖాస్తు చేయగా కేవలం 50 మందికి మాత్రమే కొత్త కార్డులు మంజూరు చేసింది ప్రభుత్వం. మిగిలిన లబ్ధిదారులకు సంబంధిత వీఆర్‌ఓలు పరిశీలించాలని వారికి దరఖాస్తుల వివరాలను అందజేసింది. జన్మభూమిలో ఉన్న వీఆర్‌వోలు పరిశీలనకు సమయం లేకపోవడం, ఆ తర్వాత సంక్రాంతి సెలవులు రావడంతో ఈ నెలకు కొత్త రేషన్ కార్డులు లేనట్టేనని కొత్త లబ్ధిదారులు భావిస్తున్నారు.

అయితే కొత్తగా పెళ్లయిన వారు వారి పాతకార్డుల్లోంచి తమ పేర్లను తొలగించుకొని కార్డుకు దరఖాస్తు చేయడంతో అటు పాత కార్డులో పేరు లేక ఇప్పుడు కొత్త కార్డు అందక అయోమయంలో కొట్టుమిట్టాడుతున్నారు. దీనిపై అధికారులను అడిగితే తమకేమీ తెలీదనడం కొసమెరుపు.

పింఛన్ల దరఖాస్తులు 696 ఇచ్చినవి.. 0!

మండలంలో గత సంవత్సరం రోజులుగా పింఛన్ కోసం ఇప్పటివరకు 696 మంది అర్హులు ఆన్‌లైన్లో దరఖాస్తులు చేసుకున్నారు. వీరు సర్పంచ్‌లు సైతం సంతకాలు చేసిన దరఖాస్తులు అందించారు. జన్మభూమి ప్రారంభమైన నియోజకవర్గానికి 2000 పింఛన్లని ఊదరకొడుతున్న ప్రభుత్వం ఇప్పటివరకు కిందిస్థాయికి ఆదేశాలు ఇవ్వలేదు. ఒక వేళ ఇచ్చినా అర్హులైన అందరికీ పింఛన్లు అందవనే తెలుస్తోంది. ఇప్పటికే పండుటాకులు ఏడాదంతా వారానికి, నెలకోమారు జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వీరిని కరుణిస్తారో లేదో మరి కొద్దిరోజుల్లో తేలిపోనుంది. ఇప్పటివరకు ఒక్కరికి కూడా మంజూరు చేయలేదని అధికారులు చెబుతున్నారు. తమ పార్టీ కార్యకర్తలకు మాత్రం పింఛన్లు ఇస్తామని ఇప్పటికే ప్రచారం చేసుకుంటున్నారు టీడీపీ నాయకులు. దీనిపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

మత్స్యకారులపై ఎందుకంత చిన్నచూపు?

గంగపుత్రులు ఆగ్రహంతో రగిలిపోతున్నారు. తమను అవమానించడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఎన్నికల హామీ అమలు చేయాలని సీఎం చంద్రబాబును కోరితే బెదింపులకు దిగుతారా అంటూ మండిపడుతున్నారు. మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం ఎస్టీ జాబితాలో చేర్చే వరకూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేస్తున్నారు. అంత అలుసుగా కనిపిస్తున్నామా అంటూ నిప్పులు చెరుగుతున్నారు.

- చంద్రబాబు అగౌరవ పరచడంపై మత్స్యకారుల మండిపాటు
- ఎస్టీ జాబితాలో చేర్చేంత వరకు పోరాటం


విశాఖలోని జీవీఎంసీ గాంధీ పార్కు వద్ద రిలే నిరాహార దీక్షలో కె.తాతారావు , మత్స్యకారులు

ద్వారకానగర్(విశాఖపట్నం): మత్స్యకారులంటే అంత అలుసా..? హుందాగా వ్యవహరించాల్సింది పోయి సమస్యలు చెప్పుకోవడానికి వెళ్లిన వారిని బెదిరిస్తారా.. హక్కుల కోసం పోరాడే స్వేచ్ఛలేదా... అంటూ ఏపీ ఫిషర్‌మెన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.తాతారావు సీఎం చంద్రబాబు నాయుడిని ప్రశ్నించారు. సమస్యలు చెప్పుకోవాడానికి వెళ్లిన మత్స్యకార నాయకులను సీఎం చంద్రబాబు తీవ్రంగా అగౌర పరిచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలంటూ ఎస్టీ సాధన సమితి ఆధ్వర్యంలో జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మత్స్యకారులు అందోళన చేస్తున్న విషయం తెలిసిందే. శుక్రవారం జిల్లా పర్యటనకు వచ్చిన సీఎంను కలిసేందుకు మంత్రి గంటా శ్రీనివాసరావు, దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ సమక్షంలో పోర్టు గెస్ట్‌హౌస్‌లో సీఎంను కలిసేందుకు శుక్రవారం వెళ్లారు. ఈ సమయంలో సీఎం చంద్రబాబు తమను అగౌరవ పరిచేవిధంగా మాట్లాడారాని, అత్యంత పరుషపదజాలం వాడి కించపరిచారని తాతారావు ఆరోపించారు. నాతోనే రాజకీయాలు చేస్తారా.. రాజకీయాలు చేస్తే...తాటతీస్తా... అంటూ అభ్యంతరకర పదజాలంలో దూషించడం దారుణమన్నారు. మత్స్యకారులను ఎస్టీ జాబితాలోకి మార్చాలని తాము అడగలేదని, టీడీపీ ప్రభుత్వమే ప్రకటించిందని గుర్తుచేశారు. అయితే ఆ హామీని నెరవేర్చాలని మాత్రమే కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్నామన్నారు. ఎస్.టి. జాబితలో చేర్పిస్తామని ఇచ్చిన హామీను ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని మాజీ కార్పొరేటర్ నీల కంఠం అన్నారు. ఫిషింగ్ హర్బర్‌కు చెందిన ఏపీ మేషన్స్‌డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.సి. అప్పారావు మాట్లాడుతూ మత్స్యకారులంటే చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. తీర ప్రాంతంపై ఉన్న హక్కును చట్టబద్ధం చేయాలని, సముద్రం తీరప్రాంతం నుంచి మమ్ముల్ని దూరం చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని మండిపడ్డారు. రిలే దీక్షకు సంఘీభావం తెలిపిన నాయకులు ఖాదీ, చేనేత వృత్తుల శాఖ ఛైర్మన్ చంద్రమౌళి, మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ నగర మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, తీరప్రాంత వాడబలిజి సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ పీరుపల్లి రాజా, కన్వీనర్ మూగి శ్రీరామూర్తి, విశాఖ కోస్టల్ మేకనైజడ్ ఫిషింగ్ బోట్ అపరేటర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ బర్రి కొండబాబు, వాసుపల్లి కృష్ణారావు, కోమర అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీల బలోపేతానికి చర్యలు

- రాష్ట్ర పరిశీలకురాలు గీత

లావేరు: కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పరిశీలకులు పి.గీత, కె.ఎస్.ఎన్.మూర్తి, అప్పాజి, సత్యవతిలు అన్నారు. సర్వశిక్షా అభియాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం రాష్ట్ర పరిశీలకుల బృందం మండలంలోని మురపాక గ్రామంలోని పీబీగనర్ కాలనీలో కేజీబీవీని సందర్శించింది. మౌలిక సదుపాయాలు, రికార్డుల నిర్వహణ, విద్యార్థుల ప్రగతిని బృందం సభ్యులు పరిశీలించారు. పరిసరాలు, కిచెన్ గార్డెన్ తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. వీరితో పాటు కేజీబీవీ ప్రత్యేకాధికారి ఎస్.హైమావతి, సీఆర్‌టీలు ఉన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న సభ్యులు

సెల్‌ఫోన్ సర్వీసింగ్‌లో ఉచిత శిక్షణ

శ్రీకాకుళం అర్బన్:

ఆంధ్రాబ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ(శ్రీకాకుళం) ఆధ్వర్యంలో నిరుద్యోగ యువకులకు జనవరి 22 నుంచి సెల్‌ఫోన్ సర్వీసింగ్‌లో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు సంస్థ డైరెక్టర్ బగాన శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు శ్రీకాకుళం జిల్లాకు చెందిన వారై 18 నుంచి 35 ఏళ్ల వయసు కలిగి 10వ తరగతి చదివిన అర్హులని పేర్కొన్నారు, శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామని తెలిపారు. ఆసక్తి గల యువకులు 08942-222234, 08942-222369 నంబర్లకు ఫోన్ చేసి పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

టెట్‌లో డిగ్రీ పర్సంటేజీ తగ్గించాలి

శ్రీకాకుళం : రాబోయే టెట్ పరీక్షకు డిగ్రీ పర్సంటేజీ 45 ఉండాలన్న నిబంధన సవరించాలని బీఈడీ పట్టభద్రుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక గౌరవాధ్యక్షుడు కరిమి రాజేశ్వరరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గత టెట్ పరీక్షల్లో డిగ్రీ ఉత్తీర్ణత ఉంటే చాలని చెప్పి ఇప్పుడు కొత్తగా డిగ్రీలో 45 శాతం ఉండాలని చెప్పడంతో లక్షల మంది నిరుద్యోగ బీఈడీ అభ్యర్థులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి సారించి కేవలం డిగ్రీ ఉత్తీర్ణత ఉంటే చాలన్న నిబంధన పెట్టాలని ఆయన కోరారు.

టీటీడీ కార్యక్రమాలపై విస్తృత ప్రచారం

శ్రీకాకుళం సిటీ:

టీటీడీ ధర్మప్రచార కార్యక్రమాలపై గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం చేయాలని టీటీడీ ధర్మప్రచార మండలి జిల్లా ఉపాధ్యక్షుడు బరాటం కామేశ్వరరావు అన్నారు. హిందూ సంప్రదాయ విలువలు పెంపొందించే కార్యక్రమంలో భాగంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారంపేట గురురాఘవేంద్రస్వామి ఆలయంలో శుక్రవారం జాగృత మహిళామణుల సమావేశం నిర్వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలపై చర్చించారు. సమావేశంలో ధర్మప్రచార పరిషత్ మహిళావిభాగం ఉత్తరాంధ్ర జిల్లాల కన్వీనర్ ఎల్ఎస్ఎన్.మూర్తి, జిల్లా ధర్మ ప్రచార పరిషత్ (ఎస్ఎస్ఎఫ్) కన్వీనర్ టీపీవీ జగన్నాథం, కో-ఆర్డినేటర్ ఎం.సన్యాసిరావు, 11 మండలాల కన్వీనర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కామేశ్వరరావు

పునరావాస కాలనీల్లో దేవాలయాలు నిర్మిస్తాం

- దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్యామలాదేవి

హిరమండలం: వంశధార నిర్వాసిత గ్రామాల్లోని దేవాలయాలను ఆయా పునరావాస కాలనీల్లో కొత్తగా నిర్మిస్తామని దేవాదాయశాఖ జిల్లా కమిషనర్ వి.శ్యామలాదేవి అన్నారు. శుక్రవారం హిరమండలం తహసీల్దార్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ వంశధార నిర్వాసిత గ్రామాలు ఇప్పటికే ఖాళీ చేయడం పూర్తయ్యిందన్నారు. కొత్తగా ఆలయాలు నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని చెప్పారు. ఫిబ్రవరి నెలాఖరుకు పనులు ప్రారంభిస్తామన్నారు. మండల కేంద్రంలోని జగన్నాథ స్వామి ఆలయ ప్రాంగణంలో షాపులపై పలు ఫిర్యాదులు వచ్చాయని, దీనిపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు.


విలేకరులతో మాట్లాడుతున్న శ్యామలాదేవి

బైక్ అడ్డు వచ్చిందని..!

- తేరుకున్న డ్రైవర్
- తృటిలో తప్పిన పెను ప్రమాదం
- రోడ్డు పక్కన బెర్మ్‌లు లేకపోవటమే కారణమా..!



కొత్తంపురం-కర్తలి గ్రామాల మధ్య రోడ్డు పక్కన ఒరిగిపోయిన ఆర్టీసీ బస్సు

కంచిలి:

మండలంలోని కొత్తంపురం, కర్తలి గ్రామాల మధ్య రోడ్డు పక్కన పొలాల్లోకి ఓ ఆర్టీసి బస్సు ఒరిగిపోయింది. ఘాటీము కుందాపురం నుంచి సోంపేటకు వెళ్లే ఆర్టీసి బస్సు ఈ ప్రమాదానికి గురయింది. ఈ బస్సు ఎప్పటిలాగే శుక్రవారం ఉదయం 8.50 గంటలకు ఘాటీముకుందాపురం గ్రామంలో బయలుదేరింది. సరిగ్గా కర్తలి గ్రామం దాటిన తర్వాత బస్సు డ్రైవర్ కె.వి.రావు కాలిచెప్పులు జారిపోయాయని సరిచేసుకొనేలోగా ఎదురుగా ద్విచక్ర వాహనం అడ్డువచ్చింది. దీంతో బస్సు డ్రైవర్ తేరుకొని సరిచేసుకొనేలోగా బస్సు అమాంతంగా కుడివైపు రోడ్డు పక్కకు దిగి పొలాల వైపునకు దూసుకెళ్లింది. వెంటనే డ్రైవర్ తేరుకొని బ్రేకు వేయటంతో పొలంలో బస్సు బోల్తాపడకుండా అలా ఒరిగిపోయి ఆగిపోయింది. ఈ సమయంలో బస్సులో సుమారు 200 మంది వరకు విద్యార్థులు, ఇతర ప్రయాణికులు ఉన్నారని కండక్టర్ సోములు తెలిపారు. ఉదయం వేళ కంచిలి, సోంపేట పట్టణాల్లో వివిధ కళాశాలలకు ఈ ప్రాంతాల నుంచి వెళ్లే 120 మంది విద్యార్థులు ఉన్నారు. అదృష్టవశాత్తు ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవటంతో అంతా ఊపిరి పీల్చుకొన్నారు. అనంతరం పోలీసులు వచ్చి కొంతసేపటి తర్వాత క్రేన్ సహాయంతో రోడ్డు పక్కన దిగబడిపోయిన బస్సును రోడ్డుమీదకు లాగించారు. దీంతో ట్రాఫిక్ యథాతథంగా సాగింది. రోడ్డుకు రెండు వైపులా కనీసస్థాయిలో బెర్మ్‌లు లేకపోవటంతో ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు అంటున్నారు.



2015 ఆగస్టు 7వ తేదీన ఇదే మార్గంలో పొలాల్లో బోల్తాపడిన ఆర్టీసి బస్సు

2015లో బోల్తా పడిన బస్సు

ఇదిలా ఉండగా ఈ మార్గంలోనే మరికొంత దూరంలో కొత్తంపురం గ్రామ చెరువు సమీపంలో 2015 ఆగస్టు 7వ తేదీన బస్సు ప్రమాదానికి గురయింది. ఆ రోజు కళాశాలలు విడిచిపెట్టిన తర్వాత సాయంత్రం పూట సోంపేట నుంచి విద్యార్థులతో వస్తున్న ఆర్టీసి బస్సు ఇక్కడ పొలాల్లోకి దూసుకెళ్లి పూర్తిగా బోల్తాపడిపోయింది. అప్పట్లో కూడా అదృష్టవశాత్తూ ఎవరికీ పెద్దగా ప్రమాదమేమి జరగలేదు. ఈ మార్గంలో కొత్తంపురం నుంచి కర్తలి గ్రామ కూడలి వరకు గల రోడ్డు ఎత్తులో ఉండి, దిగువున ఇరువైపులా పొలాలు ఉండటంతో ఎప్పటికప్పుడు ఏదో ఒక ప్రమాదం సంభవిస్తూనే ఉంది. ఇక్కడ రోడ్డుకు ఇరువైపులా ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో బెర్మ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంది. వాస్తవానికి రోడ్డుకు ఇరువైపులా రోడ్డుకు సంబంధించిన స్థలం ఎంతవరకు ఉందో సర్వే చేసి, తర్వాత అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ దిశగా ఆర్‌అండ్‌బీ శాఖ అధికారవర్గాలు ప్రయత్నం చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

డీసీఐ ప్రైవేటీకరణ తగదు



సంఘీభావ నిధి అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

రణస్థలం: డీసీఐ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా వివిధ పరిశ్రమల కార్మికుల నుంచి వసూలు చేసిన సంఘీభావ నిధి రూ. 56,360 సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.గోవిందరావుకి అందజేశారు. మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద సీఐటీయూ నాయకులు శుక్రవారం ఈ డబ్బులు అందించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన విశాఖపట్నంలో ఉన్న డీసీఐ(డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)ను ప్రైవేటీకరించాలన్న బీజేపీ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డీసీఐ ప్రైవేటీకరణ నిర్ణయంతో ఆందోళనకు గురైన ఎస్.వెంకటేష్ అనే ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు విడిచాడని అన్నారు. తన చావుతో అయినా కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఆపుతుందని ఆశిస్తున్నట్టు సూసైడ్ నోట్‌లో ఆయన రాశాడని చెప్పారు. లాభాలలో ఉన్న డీసీఐను కారుచౌకగా పెట్టుబడిదారులకు అమ్మేందుకు పాలప్డడం దారుణమన్నారు. దేశంలో పోర్టుల అభివృద్ధికి డీసీఐ అద్భుతంగా కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పి.తేజేశ్వరరావు, సి.హెచ్.అమ్మన్నాయుడు, ఎన్.వి.రమణ, బాలి శ్రీనివాసరావు, ఎస్.సీతారామరాజు, సీహెచ్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో రామ్మోహనరావు మృతి

- శోకసంద్రంలో జెడ్పీటీసీ మాజీ సభ్యురాలి కుటుంబం

రాజాం/సంతకవిటి:

సంతకవిటి మండలం హొంజరాం గ్రామానికి చెందిన డీసీసీబీ మాజీ చైర్మన్ ఎస్వీ రమణారావు సోదరుడు సిరిపురపు రామ్మోహనరావు(బాబురావునాయుడు)(60) మృతిచెందారు. గురువారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో గుండెపోటుకు గురైన మృతిచెందినట్టు కుటుంబీకులు తెలిపారు. ఈయన భార్య సిరిపురపు కుమారి రాజేశ్వరమ్మ సంతకవిటి మండల జెడ్పీటీసీ సభ్యురాలిగా 2009–14 సంవత్సరాల మధ్య పరిపాలన సాగించారు. రామ్మోహనరావు కూడా వీఆర్వోగా విధులు నిర్వహించారు. మూడేళ్ల క్రితమే ఈయన ఉద్యోగ విరమణ చేశారు. అనంతరం ఇంటి వద్ద ఉంటూ వ్యవసాయ పనులు చేయడమే కాకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. 2014 ఎన్నికల్లో కూడా ఈయన భార్య కుమారి రాజేశ్వరమ్మ సంతకవిటి మండలం నుంచి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిచారు. కేవలం 2 వేల ఓట్లు తేడాతో ఓటమి పాలయ్యారు. మరో వైపు రామ్మోహనరావు సోదరుడు సిరిపురపు వెంకటరమణారావు జిల్లాలోని సీనియర్ కాంగ్రెస్ నేత. రెండు పర్యాయాలు డీసీసీబీ చైర్మన్‌గా విధులు కొనసాగించారు. తన సోదరుడు మృతితో వెంకటరమణారావు దుంఖసాగరంలో మునిగిపోయారు. రామ్మోహనరావుకు చెందిన మరో సోదరుడు కుమారస్వామినాయుడు గతంలో రాజాం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా మూడు సంవత్సరాలు కొనసాగారు. విషయం తెలుసుకున్న మృతుడి కుమార్తె సత్యప్రభ, కుమారులు సుధాకర్, షన్ముఖరావు హుటాహుటీనా హొంజరాం చేరుకున్నారు. వీరందరికీ వివాహాలు జరిగి ఉద్యోగరీత్యా వేరే ప్రాంతాల్లో ఉంటున్నారు. తన తండ్రి మరణాన్ని జీర్ణించుకోలేక బోరున విలపించారు. రామ్మోహనరావు అకాలమరణంతో హొంజరాంతో పాటు సంతకవిటి మండలం దుంఖసాగరంలో మునిగిపోయింది. విషయం తెలిసిన వెంటనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులుతో పాటు ఆ పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పాలవలస విక్రాంత్, రాజాం, వంగర, రేగిడి, సంతకవిటి మండలాలకు చెందిన పార్టీ నేతలు పాలవలస శ్రీనివాసరావు, లావేటి రాజగోపాలనాయుడు, టంకాల పాపినాయుడు, టంకాల అచ్చెన్నాయుడు, ఉత్తరావల్లి సురేష్‌ముఖర్జీ, కరణం సుదర్శనరావు, గురుగుబెల్లి స్వామినాయుడు, వావిలపల్లి జగన్మోహనరావు, గురుగుబెల్లి గవరయ్య, కనకల సన్యాశినాయుడు, రాగోలు రమేష్‌నాయుడు, డోల తిరుపతి, మజ్జి శ్రీనివాసరావు, బండి నర్సింహులు, ఎన్ని శ్రీనివాసరావు తదితరులు హొంజరాం చేరుకుని రామ్మోహనరావు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అలాగే గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



సోదరుడు మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎస్వీఆర్



అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జోగులు, పాలవలస విక్రాంత్, ప్రజలు



రామ్మోహనరావు(ఫైల్)

వ్యక్తికి తీవ్ర గాయాలు

పోలాకి: వనితమండలం గ్రామానికి చెందిన యారబాటి శ్రీనివాసరావు అనే వ్యక్తి శుక్రవారం సాయంత్రం బెల్లం పెనంలో పడి తీవ్రగాయాలపాలైయ్యాడు. చెరుకు నుంచి బెల్లం తయారుచేసే గానుగ వద్దకు కూలీపనికి వెళ్లిన శ్రీనివాసరావు అదుపుతప్పి వేడి పెనంలో పడిపోయాడు. దీంతో ఒళ్లంతా కాలిపోయింది. వెంటనే నరసన్నపేట ప్రభుత్వాస్పత్రికి తీసుకుని వెళ్లారు. 60 శాతంకు మించి కాలినగాయాలు ఉండడంతో ప్రథమ చికిత్స అనంతరం రిమ్స్‌కు తరలించారు. ఈ విషయంపై పోలాకి పోలీసులకు ఎలాంటి సమాచారం లేదని చెప్పారు.

సారా తయారీ కేంద్రాలపై దాడులు

- 2800 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం

మందస : మందస మండలంలోని గిరిజన ప్రాంతాల్లో నాటు సారా తయారీపై ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఎక్సైజ్ స్టేషన్ పోలీసులు సంయుక్తంగా మొత్తం 20 మంది కొండలోగాం పంచాయతీలోని పలు గ్రామాల పరిసరాల్లో తోటల్లో దాడులు జరిపారు. గోపిటూరు వద్ద 1500 లీటర్లు, రామరాయి పరిధిలో 700 లీటర్లు, కొయ్యడివీధి సమీపంలో 600 లీటర్లు బెల్లం ఊటలను గుర్తించి, ధ్వంసం చేశారు. నాటుసారా తయారీకి వినియోగించే ప్లాస్టిక్ క్యాన్లను భారీగా స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 2800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఇక్కడ 15 వేల నుంచి 20 వేల లీటర్ల సారా తయారవుతుందని అంచనా వేస్తున్నారు. ఎక్సైజ్ పోలీసుల వాహనాలు రాకను గమనించిన సారా తయారీదారులు పరారీ అయినట్టు తెలుస్తోంది. ఎక్సైజ్ పోలీసులు దాడుల్లో దొరికిన ప్లాస్టిక్ క్యాన్లు, ధ్వంసం చేసిన బెల్లం ఊటలు విలువ రూ. లక్షల్లో ఉంటుందని అంచనా. ఈ దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.దాసు, ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ కె.నాగయ్య, సోంపేట ఎక్సైజ్ ఎస్‌ఐ టి.చంద్రశేఖరరావు, సిబ్బంది, పలాస బీఎంపీపీ 2,3,4 పోలీసులు పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ క్యాన్లు, బెల్లం ఊటలు



మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నప్పుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..




తలపాగా ఇ



నవరత్నాలు తెస్తా : అకా







చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..

జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం



...సే ఉత్సాహం

గుండె నిండా సంకల్పం..

లక్ష్య సాధనపై పట్టుదల..

ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..

ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..

వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్థానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబర పడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

Praja Sankalpa Yatra



రైతు బిడ్డగా..



...లా చుట్టాలి..



...క్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



అధైర్యపడొద్దు అండగా ఉంటా..



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..



ఇలిసిపురంలో నగదు లేని ఎస్‌బీఐ ఏటీఎం

డిపాజిటర్లలో గుబులు!

కేంద్ర ప్రభుత్వం త్వరలో తీసుకువస్తుందని భావిస్తున్న ఎఫ్ఆర్‌డీఐ (ఫైనాన్షియల్ రిజల్యూషన్ అండ్ డిపాజిట్ ఇన్సూరెన్స్) బిల్లు ఖాతాదారుల్లో భయాందోళనలు రేకెత్తిస్తోంది. ఫలితంగా వందలాది మంది తమ డిపాజిట్లను బ్యాంకుల నుంచి ఉపసంహరించుకుంటున్నారు. బిల్లుపై పలు సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేసేవారు లేకపోవడమే ఈ గందరగోళానికి కారణమైంది. ఇటీవల కాలంలో జిల్లాలో వంద కోట్ల రూపాయలకు పైబడి ఖాతాదారులు తమ డిపాజిట్లను బ్యాంకుల నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు సమాచారం. ఈ మొత్తాలతో స్థిరాస్తులు, షేర్లు, బంగారం వంటివి కొనుగోలు చేస్తున్నారు.



కానరాని ధనం.. ఆందోళనలో జనం

- చాలాచోట్ల ఖాళీగా దర్శనమిస్తున్న ఏటీఎంలు
- అవసరం మేరకు ఆర్‌బీఐ నుంచి రాని మొత్తాలు

శ్రీకాకుళం :

జిల్లాలో మరోసారి కరెన్సీ కష్టాలు మొదలయ్యాయి. ఏటీఎంలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి. కొన్నిచోట్ల అరకొరగా ఏటీఎం కేంద్రాలు తెరిచి ఉన్నా కొద్దిసేపటికే నగదు నిల్వలు తరిగిపోవడంతో మూత పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం రూ.1000, రూ.500 నోట్లు రద్దు చేసిన తర్వాత అమల్లోకి తీసుకొచ్చిన కొత్త రూ.2000, రూ.500 బ్లాకవుతున్నాయి. అనేక మంది వీటిని బ్లాక్ చేస్తున్నట్లు పలు మార్గాలు, సర్వేల ద్వారా తెలిసింది. ఫలితంగా బ్యాంకుల్లో నగదు కొరత ఏర్పడింది. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు, అమ్మకాల సీజన్ కావడం, గత నెలలో క్రిస్మస్, త్వరలో సంక్రాంతి పండగ రానుండటంతో ప్రజలు కూడా ఎక్కువగా లావాదేవీలు జరుపుతున్నారు. అయితే బ్యాంకుల్లో నగదు కొరత వల్ల ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని బ్యాంకుల్లో నగదు చెల్లింపులపై ఆంక్షలు విధించడం గమనార్హం.

80 శాతం ఏటీఎంలు ఖాళీ..

ఏటీఎంలలో 80 శాతం వరకు నగదు లేక ఖాళీగా ఉండడం చూస్తే కొరత ఏమేర ఉందో అర్థమవుతోంది. జిల్లాలో 70 శాతం వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నారు. వీరంతా ధాన్యం అమ్మితేనే సంక్రాంతి జరుపుకునే వీలుంది. అయితే వ్యాపారుల వద్ద డబ్బులు లేకపోవడంతో రైతులు చెల్లించలేకపోతున్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల ఖాతాల్లో జీతాలు జమ అయినప్పటికీ ఏటీఎంలలో నగదు లేకపోవడంతో వారు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి అద్దెలు, స్కూల్ ఫీజులు, నిత్యావసరాలు తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాంకుల పరిస్థితి ఇలా ఉన్నప్పటికీ ఆర్‌బీఐ నుంచి డిమాండ్ మేరకు మొత్తాలు బ్యాంకులకు చేరకపోవడంతో కరెన్సీ కష్టాలు తీరడం లేదు.



నగదు లేక మూతపడిన బలగ ఆంధ్రాబ్యాంకు ఏటీఎం

ఇబ్బందులు తప్పడం లేదు..



ఏటీఎంలలో నగదు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఖాతాల్లో డబ్బులు ఉన్నా చేతికందక పండగ పూట కష్టాలు పడాల్సి వస్తోంది. బ్యాంకుల పరిస్థితి ఇలాగే ఉంటే ఖాతాదారులు బ్యాంకుల్లో డబ్బులు ఉంచరు.

– పూడిపెద్ది రవీంద్రనాథ్, పీఎంపీల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు

నగరం మొత్తం తిరిగా



డబ్బుల కోసం నగరంలోని ఏటీఎం కేంద్రాలన్నీ తిరిగాను. కొన్నిచోట్ల ఏటీఎంలు మూతపడి ఉన్నాయి. మరికొన్ని తెరిచి ఉన్నా అందులో నగదు లేదు. నగదు కోసం అక్కడే ఉన్న బ్యాంకు అధికారులను సంప్రదించగా నగదు లేదంటూ సమాధానమిచ్చారు. దీంతో ఇంటికి వెళ్లిపోయాను.

– పి. శ్రీనివాసరావు, ఇప్పిలి గ్రామం

మహాయజ్ఞానికి సహకరించండి

- శ్రీచక్రపురం పీఠాన్ని సందర్శించిన పురందేశ్వరి


అమ్మవారి సన్నిధిలో పురందేశ్వరి


ఎచ్చెర్ల: మండలంలోని కుంచాలకురమయ్యపేటలో శ్రీచక్రపురం పీఠం వద్ద ఫిబ్రవరి 5 నుంచి చేపట్టనున్న మహాయజ్ఞానికి అందరూ సహకరించాలని కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ జాతీయ మహిళా మోర్చా ఇన్‌చార్జి దగ్గుబాటి పురందేశ్వరి కోరారు. శుక్రవారం శ్రీశక్తి పీఠానికి విచ్చేసిన ఆమెకు శ్రీ చక్రపురం పీఠాధిపతి బాల భాస్కరశర్మ ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య స్వాగతం పలికారు. అనంతరం దేవి గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేశారు. కోటి శివలింగం బానమందిర నిర్మాణానికి సంబంధించిన స్థలంలో చేపడుతున్న మహాయజ్ఞ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ఇటువంటి మహోత్తర కార్యక్రమాన్ని చేపట్టడం ఈ ప్రాంతం చేసుకున్న పుణ్యమని చెప్పారు. భక్తులంతా పాల్గొని మహాయజ్ఞాన్ని విజయవంతం చేయాలని కోరారు. భారత్ సంస్కృతి సంప్రదాయాల గల దేశామని, ఇక్కడ ఆధ్యాత్మికతను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెప్పారు. యువత ఆధ్యాత్మికతను అలవరుచుకోవాలన్నారు. ఆమెతో పాటు ట్రస్టీలు పప్పల రాధాకృష్ణ, రమేష్, తమ్మినేని గోవింద్, పైడి చంద్రరావు, ప్రపంచ ప్రచార కన్వీనర్ గురుగుబిల్లి లోకనాథం, బీజేపీ నాయకులు పూడి తిరుపతిరావు, పైడి వేణుగోపాలరావు, ఎస్.ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో 'ఆవిష్కార్ ఇంటర్ కాలేజ్ ఫెస్ట్'


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ బాబూరావు

శ్రీకాకుళం : విద్యార్థుల నైపుణ్యాలు ఆవిష్కరించేందుకు, తమను తాము మెరుగుపరచుకోవడానికి ఆవిష్కార్ వేదికగా నిలిచిందని శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బాబూరావు అన్నారు. కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులు ఏర్పాటు చేసిన 'ఆవిష్కార్ ఇంటర్ కాలేజ్ ఫెస్ట్–2018' సభకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 15 కళాశాలల నుంచి కామర్స్ విద్యార్థులు ఈ వేదికను పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఆద్యంతం పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.లచ్చన్న మాట్లాడుతూ విద్యార్థులే ఈ వేదికను ఏర్పాటు చేసి నిర్వహించడం హర్షణీయమన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌పై పట్టు లభిస్తుందన్నారు. అతిథిగా విచ్చేసిన నెక్స్‌జెన్ కంప్యూటర్స్ ఇన్‌స్టిట్యూట్ అధినేత సీహెచ్ రఘునాథన్ మాట్లాడుతూ విద్యార్థుల శక్తి సామర్థ్యాలు వ్యక్తం చేయడానికి ఇలాంటి వేదికలు ఏర్పాటు చేయడం చాలా అవసరమన్నారు. కామర్స్ విభాగం ఇన్‌చార్జి ఎల్.కృష్ణారావు మాట్లాడుతూ బీకాం విద్యార్థులకు సిలబస్‌లో భాగంగా ఈవెంట్ మేనేజ్‌మెంట్ సబ్జెక్టు ఉందని, ఇందు కోసమే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని చెప్పారు. బీకాం విద్యార్థులు జట్టుగా ఏర్పడి ఈవెంట్ నిర్వహిస్తారని, ఇందులో భాగంగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్, బిజినెస్ క్విజ్, పాటలు, డాన్స్, నాటికల పోటీలు నిర్వహించేందుకు నిర్ణయించామన్నారు. జిల్లాలోని 15 కళాశాలల నుంచి 250 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ చేతులమీదుగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కామర్స్ అధ్యాపకులు వై.లక్ష్మి, భాస్కరరావు, ప్రసాదరావు, వై.లక్ష్మీప తి, అరుణ్‌కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

12 నుంచి ఆర్టీసీ కార్మికుల సమ్మె


మాట్లాడుతున్న భాసూరి కృష్ణమూర్తి

శ్రీకాకుళం అర్బన్: కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రీజనల్ మేనేజర్ అప్పన్నకు 32 డిమాండ్లతో కూడిన వినతి ఇచ్చినప్పటికీ స్పందించని కారణంగా ఈ నెల 12 నుంచి చేపట్టనున్న సమ్మెను జయప్రదం చేయాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ కార్యదర్శి భాసూరి కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. శ్రీకాకుళంలోని ఆర్టీసీ ఈయూ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది డిసెంబరు 29న జరిగిన ఛలో 32 డిమాండ్లతో సమ్మె నోటీసు ఇచ్చామన్నారు. అయినా స్పందన లేదన్నారు. ఈ నేపథ్యంలో సమ్మె చేపట్టేందుకు నెక్ రీజియన్‌లోని 9 డిపోల కార్మికులంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డబుల్ డ్యూటీకి డబుల్ వేజెస్ చెల్లించాలని, నాన్‌స్టాప్, ఓఎంఎస్ సర్వీసులకు బుకింగ్ నిమిత్తం కండక్టర్ ఇవ్వాలని, డీసీ టీఐ–3 పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఆర్టీసీ ఈయూ నాయకులు కొర్లాం గణేశ్వరరావు, ఎస్ఎస్ఆర్ శర్మ, కె.శంకరరావు(సుమన్), బి.వి.రావు, డి.ఆర్.గోపాల్, ఎంఎస్ రావు, పి.ఇపి.రాజు, ఎస్.ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

డైవర్షన్ రోడ్డు ఆక్రమణపై సర్వే


రోడ్డు మ్యాప్‌లను పరిశీలిస్తున్న డీఐఓఎస్ ప్రకాశరావు

కొత్తూరు: మండలంలోని వైఆర్‌పేట నుంచి హిరమండలం వరకు రూ.24 కోట్లతో చేపట్టిన డైవర్షన్ రోడ్డు పనులకు సంబంధించిన సర్వే వివాదం రోజురోజుకూ ముదురుతోంది. వైఆర్‌పేట వద్ద రోడ్డు ప్రారంభంలో స్థలాన్ని కృష్ణాపురానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించుకున్నాడని వైఆర్‌పేటకు చెందిన టి.లక్ష్మణరావు ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ నెల 3న మండల సర్వేయర్ సర్వే చేశారు. ఈ సర్వే మరోసారి చేపట్టాలని ఫిర్యాదు చేయడంతో శుక్రవారం డెప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ల్యాండ్ సర్వే(డీఐఓఎస్) ఎస్.ప్రకాశరావు ఆధ్వర్యంలో రోడ్డు కొలతలు తీశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ జిరాయితీ భూమిలోకి రోడ్డు కొలతలు వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశాడు. సర్వేలో మండల సర్వేయర్లు శ్రీరాములు, శ్యామలరావు, యూనిట్–4 సర్వేయర్లు సీహెచ్ తవిటయ్య, వి.జగన్మోహనరావు, డీటీ శంకరరావు, శివయ్య పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాసిస్తేనే రండి..!



ఎల్.ఎన్.పేట: జన్మభూమిలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు



నరసన్నపేట: మాట్లాడుతున్న మంత్రి అచ్చెన్నాయుడు

- చింతలబడవంజ గ్రామసభలో స్థానికుల ఆల్టిమేటం

ఎల్.ఎన్.పేట: మండలంలోని చింతలబడవంజ గ్రామంలో శుక్రవారం నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో అధికారులకు స్థానిక సర్పంచ్‌తో పాటు ప్రజల నుంచి చేదు అనుభవం ఎదురైంది. ఉదయం పది గంటలకే అధికారులు గ్రామానికి చేరుకున్నారు. సర్పంచ్ పర్లాపు చిన్నంనాయుడు 11 గంటల వరకు జన్మభూమి సభ వద్దకు రాలేదు. సర్పంచ్ రాక కోసం అధికారులు నిరీ క్షించారు. 11 గంటల తర్వాత గ్రామసభ చేపట్టారు. గతంలో జరిగిన నాలుగు జన్మభూమి గ్రామ సభల్లో అనేక ఫిర్యాదులు చేశామని ఒక్కటీ పరిష్కరించలేదని, నాయకులు చెప్పిన పనులే చేస్తున్నప్పుడు గ్రామాల్లోకి ఎందుకు రావాలని గ్రామానికి చెందిన అన్నెపు అప్పన్న, బుడుమూరు భానుచంద్ర, బి. గంగాధరరావు, భానోజీరావులతో పా టు పలువురు అధికారులను నిలదీశారు. ప్రజల నుంచి తీసుకునే ప్రతి వినతినీ పరిష్కరిస్తామని రాత పూర్వకంగా హామీ రాసిస్తేనే జన్మభూమి గ్రామ సభను నిర్వహించాలని, లేకుంటే వెళ్లిపోవాలని గ్రామస్తులంతా పట్టుబట్టారు. దీంతో చేసేది లేక వచ్చే నెలాఖరు నాటికి రేషన్ కార్డులు ఇస్తామని మిగిలిన సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు రాతపూర్వకంగా రాసిచ్చారు. దీంతో సభ జరిగింది. అభివృద్ధి కార్యక్రమాలపై మండల ప్రత్యేక ఆహ్వానితుడు ఒమ్మి ఆనందరావు వివరిస్తుండగా మళ్లీ స్థానికులు అడ్డుపడి వాస్తవాలను వివరించారు. చెప్పేదొకటి చేసేదొకటని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక సందర్భంలో గందరగోళం ఏర్పడింది. అప్పటికే అక్కడికి చేరుకున్న సరుబుజ్జిలి ఎస్సై బి.అశోక్‌బాబు తన సిబ్బందితో పరిస్థితిని అదుపు చేశారు.

ప్రైవేటు ఏజెన్సీ ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

నరసన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు తగిన విధంగా మౌలిక సదుపాయాలు కల్పించనున్నామని, ఈ మేరకు ఒక ప్రైవేటు ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించనున్నామని రవాణాశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం మండలం గొట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం పాఠశాలల్లో ఉన్న సమస్యలను సర్వే ద్వారా సేకరిస్తున్నామని పాఠశాలల అభివృద్ధికి రాష్ట్రంలో రూ. 4800 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేయనుందని అన్నారు. ఈ నిధులు ఒక సంస్థకు అప్పగించి దాని ద్వారా మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తామన్నారు. ఫిబ్రవరి నెల నుంచి రేషన్ డిపోల ద్వారా కంది పప్పు ఇస్తామని తెలిపారు. గొట్టిపల్లి గ్రామంలో సమస్యల పరిష్కారానికి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని, గ్రామస్తులు విధిగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీఓ డీవీ విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎంపీపీ పార్వతమ్మ, జెడ్పీటీసీ శకుంతల, సర్పంచ్ కృష్ణవేణి,వ్యవయశాఖ జేడీ అప్పలస్వామి, డీఆర్‌డీఏ పీడీ కిషోర్‌కుమార్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.

'బెంతొ ఒరియాలపై టీడీపీ ఉక్కుపాదం'



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నర్తు రామారావు

కవిటి: బెంతో ఒరియా సామాజిక వర్గం సమస్యలు సీఎం ఎదుట ప్రస్తావించకుండా అడ్డుకోవడం పిరికిపంద చర్య అని వైఎస్సార్‌సీపీ నేతలు వ్యాఖ్యానించారు. శుక్రవారం కవిటిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయకర్త నర్తు రామారావు ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ప్రభుత్వ గుర్తింపు పొందిన జన్మభూమి మాఊరు గ్రామసభకు ఓ అణగారిన వర్గమైన బెంతో ఒరియాలు తమ కులధ్రువీకరణ సమస్య సీఎంకు తెలిపేందుకు వెళ్లకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. బెంతొ ఒరియా సంఘం నేతలు రజనీకుమార్ దొళాయి, శ్యాంపురియాలను అరెస్టు చేయడం ఆ సామాజిక వర్గం ప్రజల్లో భయోత్పాతాన్ని కలుగజేయడమేనన్నారు. వీరి సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కార్యక్రమంలో రామారావుతో పాటు కడియాల ప్రకాష్, బి.జయప్రకాష్, పూడి నేతాజీ, శ్యాంపురియా, రజనీకుమార్‌దొళాయి, వై.నీలయ్య, భాస్కరరావు, దేవరాజ్‌సాహూ, బృందావన్ దొళాయి, లచ్చయ్య, ప్రవీణ్, వెంకటరావు తదితరులు ఉన్నారు.

'మత్స్యకారులను ఎస్టీల్లో చేర్పించాల్సిందే'



మత్స్యకారుల దీక్షలో మాట్లాడుతున్న కొల్లు శ్రీనివాసరావు

శ్రీకాకుళం పాతబస్టాండ్: మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్పించాల్సిందేనని తూర్పుగోదావరి జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు కొల్లు శ్రీనివాసరావు అన్నారు. కలెక్టరేట్ వద్ద మత్స్యకారులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష 26 వరోజు శుక్రవారం కార్యక్రమాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎన్నికల ముందు ఓట్లు కోసం హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత మత్స్యకారులను ఈ ప్రభుత్వం మోసం చేసిందని ఆ యన అన్నారు. మత్స్యకారులను ఎస్టీల్లో చేర్పించేంతవరకు ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. అంతక ముందు మత్స్యకారులు పెద్ద ఎత్తున పాతబస్టాండ్ నుంచి కలెక్టరేట్ వద్ద రిలే నిరాహార శిబిరం వరకు ర్యాలీగా వెళ్లారు. నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకుని నిరసన తెలిపారు.

'చంద్రబాబుకి మత్స్యకారులంటే అంత అలుసా?'

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): విశాఖపట్నంలోని పోర్టు అతిథి గృహంలో చంద్రబాబునాయుడుని కలిసేందుకు మంత్రి గంటా శ్రీనివాసరావు, వాసుపల్లి గణేష్‌లతో కలిసి మత్స్యకారులు వెళితే 'ఏం తమాషాగా ఉందా.. న్యాయం చేసే వరకు ఆగరా.. రోడ్డెక్కితే ఎస్టీల్లో చేరుస్తానను కుంటున్నారా...తొక్క తీస్తాను' అంటూ బెదిరించడం సరికాదని మత్స్యకార ఎస్టీ సాధన సమితి నాయకులు మడ్డు రాజారావు, చింతపల్లి సూర్యనారాయణ, దూడ సుధాకర్, మైలపల్లి నర్సింహమూర్తి, మోస ఫల్గుణరాజు, మూగి రామారావు, సూరాడ కన్నారావు, కొండా సింహాచలం, మైలపల్లి రాజు ఓ ప్రకటనలో తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో మత్స్యకారులను ఎస్టీల్లో చేరుస్తామని మాటిచ్చారని, ఇప్పుడు ఆ మాట విస్మరించారని విమర్శించారు. జిల్లా పర్యటనకు ఇచ్ఛాపురం సీఎం చంద్రబాబు నాయుడు వస్తే కనీసం మత్స్యకారుల దీక్ష గురించి చర్చించకపోవడం దారుణమని పేర్కొన్నారు. అంతేకాకుండా శ్రీకాకుళం నియోజకవర్గం పూర్తిగా మత్స్యకారుల ఓట్లతోనే గెలిచి కనీసం తమ కోసం ఓ అడుగు ముందుకేసే ప్రయత్నం చేయకపోవడం దురదృష్టమని తెలిపారు.

'ప్రభుత్వ పని సిగ్గు చేటు'

హిరమండలం: వంశధార నిర్వాసితులను పోలీసు పహారాలో బలవంతంగా ఖాళీ చేయించారని, ఆ పనిని సాక్షాత్తు సీఎం సమర్థిస్తూ కొనియాడడం సిగ్గు చేటని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.కృష్ణవేణి అన్నారు. ఆమె శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. తమ ప్రాంతం అభివృద్ధి కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులను రోడ్డుకు ఈడ్చి ఏం ఘనత సాధించాని ప్రశ్నించారు. కనీసం వారి బాగోగులనైనా కనుక్కోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నిర్వాసితులకు ఇళ్లు నిర్మించి, వారికి ఉపాధి చూపించాలని కోరారు.

'వంశధార నిర్వాసితులను పట్టించుకోని ముఖ్యమంత్రి'

పాతపట్నం:



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి

వంశధార ప్రాజెక్టు పూర్తయితే ఇచ్ఛాపురం వరకు నీరు అందుతుందని చెప్పిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఏడు వేల మంది వంశధార నిర్వాసితులను నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారని వైస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి శాంతి ఆరోపించారు. స్థానిక విలేకరులతో ఆమె శుక్రవారం మాట్లాడారు. టీడీపీ ప్రభుత్వ నిరంకుశంగా వ్యవహరించి అధికారులతో గ్రామాలు ధ్వంసం చేయించిందని తెలిపారు. సీఎం జిల్లాకు వచ్చి కూడా వారిని కనీసం చూడలేదన్నారు. శ్రీకాకుళం రావడానికి ప్రయాణ ఖర్చులు రూ.3కోట్ల వరకు అవుతాయని, కానీ ఏడు వేల కుటుంబాలు ఇళ్లు లేకుండా ఉంటే మంత్రులు అచ్చెన్నాయుడు, కళావెంకటరావు, ఫిరాయింపు ఎమ్మెల్యే కలమట వెంకటరమణలు పట్టించుకోలేదని విమర్శించారు. ఎమ్మెల్యే అవినీతిలో కూరుకుపోయారని, ఆక్రమణలు చేయడంలో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నారని ఆరోపించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రెటేటి షణ్ముఖరావు, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధానకార్యదర్శి యరుకొల వెంకటరమణ, కొండాల అర్జునుడు, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కే.జానకమ్మ, బి.వరలక్ష్మి, రెడ్డి రాజు, రోకళ్ల బాలరాజు పాల్గొన్నారు.

వర్తకులు బిల్లులు ఇవ్వాల్సిందే

శ్రీకాకుళం న్యూకాలనీ: వస్తు సేవల పన్ను చట్టం–2017 ప్రకారం వర్తకులు వినియోగదారులకు బిల్లులు ఇవ్వాల్సిందేనని శ్రీకాకుళం సర్కిల్ స్టేట్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ జి.రాణీమోహన్ స్పష్టం చేశారు. ఇప్పటికే చాలా గడువు ఇచ్చామని, ఇకపై బిల్లులు ఇవ్వని వర్తకుల నుంచి పెనాల్టీలు వసూలు చేస్తామని హెచ్చరించారు. శుక్రవారం స్థానిక అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో కిరాణా వర్తకులు, రవాణా వర్తకులు (ట్రాన్స్‌పోర్టర్స్)తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వర్తకులు తమకు జీఎస్టీపై పూర్తి స్థాయిలో అవగాహన రాలేదని చెబుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వారి విజ్ఞప్తిపై రాణీమోహన్ ప్రతిస్పందించి ఇప్పటికే చాలా గడువు ఇచ్చామని, అవగాహన కల్పించేందుకు హెల్పింగ్ సెల్‌ను ఏర్పాటుచేశామన్నారు. ప్రతీరోజు డెకాయ్ ఆపరేషన్‌ను నిర్వహించి బిల్లులు ఇవ్వని వర్తకుల నుంచి రూ.20వేలు జరీమానాను విధిస్తామని స్పష్టం చేశారు.

అలాగే ట్రాన్స్‌పోర్ట్ ప్రతినిధులను ఉద్దేశించి సంయుక్త కమిషనర్ ఎన్.శ్రీనివాసరావు వెబ్ ద్వారా మాట్లాడుతూ.. ట్రాన్స్‌పోర్టర్ తప్పనిసరిగా సరుకుల రవాణాతో పాటు కన్‌సైనార్, కన్‌సైనీ, జీఎస్టీ నంబర్, అమౌంట్, కమోడిటీ వంటి వివరాలను తెలుపూ ప్రొఫార్మాను జతచేయాలని సూచించారు. అలా చేయని పక్షంలో దాడుల్లో పట్టుబడితే జరీమానాలు విధించడం జరుగుతుందన్నారు. రాణీమోహన్‌ను కలిసినవారిలో శ్రీకాకుళం వర్తక సంఘం అధ్యక్షులు కె.హరగోపాల్, ట్రాన్స్‌పోర్టర్ల సంఘ ప్రతినిధులు రాము, శ్రీనివాస్, జీఎస్‌టీఓ ఇ.వి.సత్యనారాయణ, కె.ఫల్గుణరావు, సీహెచ్ శ్రీనివాసరావు, డి.నానాజీ, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.



వర్తక సంఘ నాయకులతో మాట్లాడుతున్న రాణీమోహన్

కేంద్రంపై రాష్ట్రం దుష్ప్రచారం చేస్తోంది: పురేందశ్వరి



మీడియాతో మాట్లాడుతున్న పురందేశ్వరి

కాశీబుగ్గ : రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన పరమైన విషయాల్లో తప్పులు కేంద్రంపై నెట్టేస్తోందని కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ కేంద్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. కాశీబుగ్గలో బీజేపీ నియోజకవర్గ బూత్‌కమిటీ సమావేశానికి శుక్రవారం ఆమె హాజరై మాట్లాడారు. విశాఖ రైల్వే జోన్ షయంలో ఒడిశా అభ్యంతరాలు అడ్డుగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రం అమలు చేస్తున్న పథకాల్లో 80 తం కేంద్రంఇస్తున్న నిధులని, కానీ ఈ పథకాలు అందించడం లేదనే ఆరోపణ తమ వరకూ వచ్చిందని తెలిపారు. మిత్రపక్షంపై ఇలాంటి వైఖరి కొనసాగితే తమ సామర్థ్యాన్ని బట్టి అన్ని స్థానాల్లో అభ్యర్థులను నిలబెడతామన్నారు.

'లబ్ధిదారులకు రుణ యూనిట్లు పంపిణీ చేయాలి'

శ్రీకాకుళం పాతబస్టాండ్: వివిధ కార్పొరేషన్ల ద్వారా మంజూరైన రుణ యూనిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్ఎస్ రావత్ అన్నారు. శుక్రవారం ఆయన జిల్లా అధికారులతోనూ, బ్యాంకు అధికారులతోనూ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈనెల 11వ తేదీ నాటికి అన్ని కార్పొరేషన్ల ద్వారా అందించాల్సిన యూనిట్లు సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి మండల కేంద్రంలోనూ నగదు రూపంలో, యూనిట్ల రూపంలో ఆస్తుల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. త్వరిత గతిన యూనిట్లను గ్రౌండ్ చేసి, వివరాలను బ్యాంకర్లు ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేయాలని తెలి పారు. కార్యక్రమంలో జేసీ కేవీఎన్ చక్రధరబాబు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కేవీ ఆదిత్యలక్ష్మి, బీసీ కార్పొరేషన్ ఈడీ జి.రాజారావు, ఎల్‌డీఎం కె.సత్యనారాయణ, ఎస్‌బీఐ ఏపీజీవీబీ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

శ్రీకాకుళం రూరల్: మండలంలోని ఖాజీపేట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ముద్దాడ సుమతీ, ఎంపీటీసీ బి.బాబూరావు, గ్రామపెద్దలు ముద్దాడ కృష్ణమూర్తినాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొర్లె మహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన అవసరం

శ్రీకాకుళం: ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై విద్యార్థులు అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. బాబూరావు సూచించారు. కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ ఉత్తర్వుల ప్రకారం జన్మభూమి–మా ఊరు ఐదో విడత కార్యక్రమంలో భాగంగా 'విద్యాముఖచిత్రం' అంశంపై శుక్రవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సంబంధిత అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలను విద్యార్థులతోపాటు తిలకించారు.

రేపు ఏపీసీపీఎస్ఈఏ సమావేశం

శ్రీకాకుళం రూరల్: స్థానిక రెవెన్యూ భవన్‌లో ఆదివారం ఏపీసీపీఎస్ఈఏ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘ ప్రతినిధి బోకర బాలకృష్ణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పాలేల రామాంజనేయులు యాదవ్, సంఘ ప్రధాన కార్యదర్శి బాజీపటాన్, ఆర్థిక కార్యదర్శి రొంగల అప్పలరాజు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు.

అనాథ పిల్లలకు దుప్పట్ల పంపిణీ



అనాథ పిల్లలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కార్మికులు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): ఓ హోటల్ ఔదార్యం అనాథ పిల్లల అవసరం తీర్చింది. నగరంలోని ఓ హోటల్‌లో అనాథ పిల్లలకు సాయం చేయడానికి ఓ బాక్స్ ఏర్పాటు చేశారు. ఈ బాక్స్‌ని 50రోజులు పాటు ఉంచితే ఓ పన్నెండు దుప్పట్లు కొనేంత సొమ్ము పోగయ్యింది. దీంతో శ్రీకాకుళం నగరంలో బ్యాంకర్స్‌కాలనీలో చెత్తసేకరణ చేసే కార్మికులు కె.చిన్న, కె.జనార్దనరావు, రాజులు కలిసి శుక్రవారం శరణ్య మనో వికాస కేంద్రంలో అనాథ పిల్లలకు ఈ దుప్పట్లు అందించారు. ఇకపై ప్రతి నెలా వచ్చే డబ్బుతో అనాథలను ఆదుకుంటామని తెలిపారు.

ఎస్ఎస్ఆర్ కళాశాలలో విద్యా వికాసం

శ్రీకాకుళం: స్థానిక ఎస్ఎస్ఆర్ డిగ్రీ, పిజీ కళాశాలలో శుక్రవారం ప్రభుత్వ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ ఆదేశాల మేరకు విద్యా వికాసం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి. ధర్మారావు మాట్లాడుతూ విద్య ప్రాధాన్యత, ఆవశ్యకతలను గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఏట కృష్ణమోహన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మందిరాలకు విరాళం

శ్రీకాకుళం రూరల్: తల్లిదండ్రులపై ఉండే భక్తిని చాటుకునేందుకు ఏటా వారిని స్మరిస్తున్నారు దశరథరావు. తల్లిదండ్రుల విగ్రహాలను ప్రతిష్టించిన ఆయన ఐదో వార్షికోత్సవం సందర్భంగా అక్కడ పూజలు నిర్వహించారు. అలాగే పెదపాడులోని షిర్డీసాయి మందిరానికి రూ.10వేలు, ఆంజనేయస్వామి గుడికి రూ.5వేలు విరాళంగా అందించారు.

జన్మభూమి కమిటీ సభ్యుల నిలదీత

శ్రీకాకుళం రూరల్: మండలంలోని వప్పంగి, సానివాడ, ఇప్పిలి గ్రామాల్లో శుక్రవారం జరిగిన జన్మభూమి కార్యక్రమాలు రసాభాసగా మారాయి. వప్పంగిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ గుండ జగపతి మాట్లాడుతూ పూర్తిస్థాయిలో డ్వాక్రా రుణాలు మాఫీ చేశామని చెప్పారు. దీంతో అదే గ్రామానికి చెందిన పెద్దిన ఉమామహేశ్వరరావు, మెండ రాంబాబు, చల్లా భాస్కరరావులు ఆయన ప్రసంగాన్ని అడ్డుకుంటూ నిలదీశారు. తమ పంచాయతీలో ఏ ఒక్క రైతుకూ రుణమాఫీ జరగలేదని, డ్వాక్రా మహిళల గ్రూపుల్లో వేస్తామన్న డబ్బులు పూర్తిస్థాయిలో పడలేదన్నారు. పింఛన్లూ అందడం లేదని మండిపడ్డారు.

శ్యామపాలెంకు చెందిన ఉష, ఈశ్వరరావు అనే దంపతులు అధికారుల ముందు తమ గోడు వెళ్లబోసుకున్నారు. తమ ఇంటి స్థలంలో బాత్‌రూమ్ కట్టేందుకు సిద్ధపడగా ఓ వ్యక్తి పని జరగకుండా అడ్డుకుంటున్నాడని ఫిర్యాదు చేశారు. దీనిపై ఆర్టీవో దయానిధి స్పందిస్తూ వెంటనే ఈ విషయంపై విచారణ చేయాలని వీఆర్వోను ఆదేశించారు.

ఇప్పిలిలో జరిగిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో తమకు పెన్షన్లు, రేషన్ కార్డులు అందడం లేదంటూ ఇప్పిలి గ్రామస్తులు ఏకరువు పెట్టారు. టీడీపీ నేతలు పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని స్థానిక సర్పంచ్ భర్త శ్రీనివాసరావును నిలదీశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మురళీకృష్ణ కలుగుజేసుకొని అర్హులకు పింఛన్లు ఇస్తామని తెలిపారు. సానివాడలో జరిగిన కార్యక్రమంలో పోలీసులు ప్రశ్నించడానికి వచ్చిన వారిని అడ్డుకున్నారు.



రూరల్: పెన్షన్ అందలేదంటూ జన్మభూమి కమిటీ సభ్యులను నిలదీస్తున్న గ్రామస్తులు



గార: అధికారులకు వినతి పత్రం అందిస్తున్న రామచంద్రాపురం రైతులు

'అంతరాయాలు లేని విద్యుత్ కావాలి'

గార: అంపోలు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని రామచంద్రాపురం, గొంటి, వాడాడ ప్రాంత వ్యవసాయ పంపుసెట్లకు ఇచ్చే త్రీఫేజ్ విద్యుత్‌ను అంతరాయం లేకుండా సరఫరా చేయ్యాలని పలువురు రైతులు అధికారులను కోరారు. శుక్రవారం రామచంద్రాపురం పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి సమావేశంలో ఈ మేరకు వినతి పత్రం అందించారు. అంపోలు సబ్‌స్టేషన్ నుంచి వ్యవసాయ ఫీడర్, గృహసంబంధిత ఫీడర్ ఒకే లైనుపై ఉండటంతో ఎటునుంచి సమస్య వచ్చినా మొత్తం సరఫరా ఆపివేస్తున్నారని తెలియజేశారు. దీనిపై ఏఈ డి.జగదీశ్వరరావు మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తానని, దీనికి నిధులు అవసరమని పేర్కొన్నారు. ఎంపీడీవో పక్కి కాంతారావు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలాఖరు కల్లా రెండు ఫీడర్లు వేర్వేరుగా అయ్యేలా చూడాలని, లేకపోతే 24 గంటల విద్యుత్ సరఫరాకు అర్థం ఉండదన్నారు.

బందరువానిపేట, తూలుగు పంచాయతీల్లో జన్మభూమి సమావేశాలు జరిగాయి. ఈ సమావేశంలో ఎంపీపీ గుండ అమ్మలు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు గుండ భాస్కరరావు, సర్పంచ్ అంబటి అంబిక, ఎంపీటీసీ రేవతీ చక్రధర్, కొయ్యాన జగదీష్, వైఎస్సార్‌సీపీ నాయకుడు కొయ్యాన నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి బిల్లులు అందించాలి'

గార: ఏడాదిగా ఉపాధి బిల్లులు అందడం లేదని, రాష్ట్ర విభజన సమయంలో పంచాయతీలో 80 ఇళ్లు కట్టుకున్నారని వారికి బిల్లులివ్వాలని వైఎస్సార్ సీపీ నాయకుడు, ఎంపీటీసీ ప్రతినిధి కొయ్యాన నాగభూషణం కోరారు. శుక్రవారం తూలుగు పంచాయతీలో జరిగిన జన్మభూమి సమావేశంలో ఆయన ఎమ్మెల్యే గుండలక్ష్మీదేవి, అధికారులకు ఈ మేరకు విన్నవించారు. జెడ్పీటీసీ ప్రతినిధి గొండు మూర్తి మాట్లాడుతూ ఉపాధి బిల్లులు అందకపోవడం వాస్తవమేనని దీనిపై ప్రభుత్వం దృష్టి సారించిందని తెలిపారు.

ఈ సందర్భంగా స్థానిక పాఠశాల విద్యార్థులు 'మా తెలుగుతల్లికి మల్లె పూదండ', స్వాగతం, స్వాగతం అంటూ చేసిన నృత్యరూపకాలు అందరినీ అలరించింది. విద్యార్థులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ జగదీష్, ఎంపీపీ ప్రతినిధి గుండ భాస్కరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పీస రమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

గార: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి. జన్మభూమి సమావేశాలు సందర్భంగా విద్యా వికాసం పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రదర్శించిన పలు అంశాలు అందరినీ ఆలోచింపజేశాయి.

గార జెడ్పీ పాఠశాలలో నిర్వహించిన ఈ పోటీల్లో స్వచ్ఛ భారత్‌కు ఊతమిచ్చేలా ప్రాజెక్టు, ఇంటి పంట, సేంద్రీయ వ్యవసాయం వంటి ప్రాజెక్టులు బాగున్నాయని గార సర్పంచ్ బడగల వెంకటప్పారావు అన్నారు. అంపోలు పంచాయతీ ఆడవరం, కళింగపట్నం పాఠశాలల్లో ప్రదర్శనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుజ్జలరమ హిమగిరి, హెచ్‌ఎం విశ్వేశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు



వైజ్ఞానిక ప్రదర్శన పరిశీలిస్తున్న దృశ్యం

సంతోషిమాతకు విశేష అలంకరణ



శ్రీకాకుళం సిటీ: పాతశ్రీకాకుళం సమీపంలోని సంతోషిమాత అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారిని విశేషంగా అలంకరించారు. ఆలయ అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ప్రత్యేక పూజలను చేశారు. కుంకుమ పూజలు, అష్టోత్తర శతనామార్చన, మహా హారతి కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.

'జీవితంలో విద్య కీలకం'



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ సంపతిరావు రామకృష్ణరాజు

శ్రీకాకుళం: జీవితంలో విద్య అనేది చాలా కీలకమని సక్రమ పద్ధతి, మార్గంలో దాన్ని అభ్యసించి భావిభారత పౌరులుగా మారాలని హెచ్‌పీఎన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంపతిరావు రామకృష్ణరాజు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ అనుబంధ సంస్థ అయిన ఆ కళాశాలలో శుక్రవారం 'జన్మభూమి–మన ఊరు' కార్యక్రమంలో భాగంగా 'విద్య–వికాసం' అనే అంశంపై 900 మంది విద్యార్థులతో అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణరాజు మాట్లాడుతూ విద్యార్థి పరిశోధనల్లో భాగస్వామ్యం కావాలని, పట్టుదల, పోటీతత్వంతో విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కొత్తకోట రవీంద్ర, బోసుబాబు, సోబన్‌బాబు తదితరులు మాట్లాడుతూ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరావు, నాగరాజు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
శ్రీకాకుళం | శనివారం |
జనవరి | 6

Portal Updates:
www.sakshieducation.com
➔ TS TRT 2017 SGT Exam: 6 Online Practice Tests Available
➔ Navodaya Vidyalaya Samiti: Non-Teaching Staff CBT Admit Card
➔ AP & TS Intermediate, Material, Bit bank and Model Papers

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx

Send your Feedback to..v

'చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం'



గంగనపల్లె వెంకటరమణ
స్కూల్ అసిస్టెంట్ (తెలుగు),
జెడ్‌పీహెచ్ఎస్, పి.వి.జి. పల్లె,
పుల్లంపేట, వైఎస్ఆర్ కడప జిల్లా



4. వెన్నెల

సామర్థ్యం: 1. అవగాహన- ప్రతిస్పందన

♦ కింది పద్యాలకు ప్రతిపదార్థాలు రాయండి. *4 మార్కులు*

సూచనలు:

1. అన్వయక్రమాన్ని పాటిస్తూ, క్రియా పదంతో ముగించినందుకు 1 మార్కు.
2. అన్ని పదాలకు సరైన అర్థాలు రాసినందుకు (సంధి పదాలను విడదీసి రాయాలి) 3 మార్కులు.

1. **సురుచిర తారకా కుసుమ శోభి నభోంగణభూమిc గాలమ
న్గరువపు సూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపcగ నిశాసతి కెత్తిన క్రొత్తతోcపుc బెం
దెర యన నొప్పె సాంధ్య నవదీధితి పశ్చిమ దిక్తటంబునన్**

ప్రతిపదార్థం:
సురుచిర = చాలా అందమైన
తారకా = చుక్కలనే; కుసుమ = పూల చేత
శోభి = అలంకరించిన
నభః + అంగణ భూమిన్ = ఆకాశమనే రంగస్థలం (వేదిక)పై
కాలము + అన్ = కాలమనే
గరువపు = గొప్ప;
సూత్రధారి = సూత్రధారి (దర్శకుడు)
జతనంబున = ప్రయత్న పూర్వకంగా
దిక్పతి కోటి = దిక్పాలకుల సమూహం
ముందటన్ = ముందు (ఎదుట)
సరసముగా = చక్కగా (యుక్తంగా)
నటింపగ = నాట్యం చేయడానికి సిద్ధపడిన
నిశాసతికి = రాత్రి అనే స్త్రీకి
ఎత్తిన = నిలిపిన (పట్టిన)
క్రొత్త = కొత్తదైన; తోcపున్ = ఎర్రని
పెన్ + తెర = పెద్ద తెర; అనన్ = అన్నట్లుగా
పశ్చిమ దిక్ + తటంబునన్ = పడమటి తీరంలోని (పడమటి దిక్కున)
సాంధ్య = సంధ్యకు సంబంధించిన (సంధ్యాకాలపు)
నవ దీధితి = కొత్త వెలుగు
ఒప్పెన్ = ప్రకాశించింది

♦ **కింది పద్యాలను పాదభంగం లేకుండా పూరించి, భావాలను రాయండి.** *4 మార్కులు*

సూచనలు:

1. పాదభంగం లేకుండా పద్యాన్ని పూరించినందుకు (4 × ½) 2 మార్కులు.
2. సరైన భావం రాసినందుకు 2 మార్కులు మొత్తం.

1. 'దెసలను కొమ్మ లొయ్య .... సముత్సుకాకృతిన్' అనే పద్యాన్ని పూరించి, భావాన్ని రాయండి.

పద్యం:
**దెసలను కొమ్మ లొయ్య నతిదీర్ఘములైన కరంబులన్ బ్రియం
బెసcగcగ నూcది నిక్కి రజనీశ్వరుc డున్నతలీలc బేర్చు నా
కస మను పేరి భూరుహము కాంత నిరంతర తారకా లస
త్కుసుమ చయంబు గోయుటకొకో యనc బ్రాcకె
సముత్సుకాకృతిన్**

భావం: దిక్కులనే కొమ్మలతో, ప్రకాశించే చుక్కలనే పూవులతో పెద్ద చెట్టులాగా కనిపిస్తోంది ఆకాశం. తన పొడవైన చేతులతో ఆ పూవులను అందుకునేందుకా అన్నట్లు చంద్రుడు మిక్కిలి ఉత్సాహంతో విజృంభించాడని ఎర్రన వర్ణించాడు.

సామర్థ్యం : 2. వ్యక్తీకరణ (స్వీయ రచన)

♦ లఘు సమాధాన ప్రశ్నలు. *2 మార్కులు*

1. **వెన్నెల పాఠ్యాంశాన్ని రచించిన కవి గురించి రాయండి.**
కవి: ఎర్రా ప్రెగ్గడ (ఎర్రన) **కాలం:** 14వ శతాబ్దం
రచనలు: భారతంలో అరణ్య పర్వ శేషం, హరివంశం, నృసింహపురాణం,రామాయణం మొదలైనవి.
బిరుదులు: శంభుదాసుడు, ప్రబంధ పరమేశ్వరుడు
శైలి: ఎర్రన రచనలో వర్ణనలు అధికంగా ఉంటాయి. తరువాతి కాలంలోని కవుల వర్ణనకు ఎర్రన వర్ణనలే ప్రేరణనిచ్చాయి.
ఇతర విషయాలు: కవిత్రయంలో మూడవవాడు ఎర్రన. ఈయన గురువు శంకరస్వామి. తల్లిదండ్రులు పోతమాంబిక, సూరనార్యులు. ఎర్రన అద్దంకిని రాజధానిగా చేసుకొని పాలించిన ప్రోలయ వేమారెడ్డి ఆస్థాన కవి.
2. **వెన్నెల పాఠ్యాంశ నేపథ్యాన్ని రాయండి.**
హిరణ్యకశిపుడు వనవిహారం చేసిన సందర్భంలో వసంత రుతువును, సాయం సమయాన్ని, చంద్రోదయాన్ని ఎర్రన వర్ణించాడు. రోజంతా తీవ్రమైన ఎండను ప్రసరింపజేసిన సూర్యుడు ఇంకా ఉష్ణ తాపాన్ని పెంచితే అసుర నాయకుడైన హిరణ్యకశిపుడు సహింపడేమో అన్నట్లు నెమ్మదిగా పక్కకు తొలగిపోయాడు. ఆ తర్వాత ప్రకృతిలో వచ్చిన మార్పులను వర్ణించడమే ఈ పాఠ్యాంశ నేపథ్యం.
3. **కావ్య ప్రక్రియను గురించి రాయండి.**
ఎర్రన రచించిన 'వెన్నెల' పాఠ్యాంశం కావ్య ప్రక్రియకు చెందింది. ప్రాచీన తెలుగు సాహిత్య ప్రక్రియల్లో కావ్య ప్రక్రియ ఒకటి. ఇందులో వర్ణనలు ఎక్కువగా ఉంటాయి. కావ్యాల్లో శృంగార, భక్తి, వీర రసాలకు, కథాకథనానికి ప్రాధాన్యం ఉంటుంది. నృసింహ పురాణం, హరివంశం మొదలైనవి ఎర్రన కావ్యాలు.
4. **వెన్నెలను వర్ణించడానికి కవి ఏయే అంశాలను ఎన్నుకున్నాడో తెల్పండి.**
కవిత్రయంలో మూడవ వాడు ఎర్రన. ఈయన తన నృసింహపురాణంలో వెన్నెలను ఎంతో రమణీయంగా వర్ణించాడు. వెన్నెల తెల్లగా ఉంటుంది. కాబట్టి ధవళ వర్ణాన్ని సూచించే పాలసముద్రం, ప్రకాశిస్తున్న చంద్ర బింబం, సరస్సులో విచ్చుకున్న కలువపూలు, చంద్ర కాంత శిలలు, అందమైన స్త్రీల చిరునవ్వుల కాంతి అనే అంశాలను ఎన్నుకొని కవి వెన్నెలను వర్ణించాడు.
5. **'కాటుక గ్రుక్కినట్టి కరవటంబన జగదండఖండ మమరె' ఈ మాటలు కవి ఏ సందర్భంలో పేర్కొన్నాడో వివరించండి.**
సాయం సంధ్యా సమయంలో ఆకాశంలో దట్టంగా వ్యాపించిన చీకటిని వర్ణిస్తున్న సందర్భంలో కవి ఎర్రన పలికిన మాటలివి. అధికమైన చీకటి కారణంగా కంటికి ఏమీ కనిపించడం లేదు. ఇది ఎట్లా ఉందంటే దిక్కులు, ఆకాశం, భూమి ఒకదానిలో ఒకటి కలిసిపోయి, బాగా కాటుక నింపిన భరిణె (కరవటంబు) లాగా విశ్వమంతా నల్లగా ఉందని కవి పేర్కొన్నాడు. కవి ఊహ నిజంగా అద్భుతం.

♦ **మరికొన్ని మాదిరి ప్రశ్నలు**

6. పున్నమి నాటి చంద్రబింబాన్ని చూస్తే చంద్రుడిలో ఏమేమి ఉన్నట్లుగా మీరు అనుభూతి చెందుతారు?
7. పౌర్ణమి నాటి కలువలను చూస్తుంటే మీకు కలిగే ఆనందం ఎలా ఉంటుందో ఊహించి రాయండి.
8. వెన్నెలను చూసిన కలువలు ఎలా ప్రతిస్పందించాయో మీ పాఠం ఆధారంగా రాయండి.
9. చంద్రుడు తన వెన్నెలతో ప్రపంచానికి ఆహ్లాదాన్ని ఎలా కలిగించాడని ఎర్రన వర్ణించాడు?

♦ **మాదిరి వ్యాసరూప సమాధాన ప్రశ్నలు. 5 మార్కులు**

1. వెన్నెల పాఠ్యభాగ సారాంశాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
2. వెన్నెల విస్తరించిన విధానాన్ని మీ సొంతమాటల్లో రాయండి. (లేదా)
3. రాత్రి అనే ఆలోచన రానీయక, చీకటి అనే పేరును విననీయక ఆనంద తరంగంలా విస్తరించిన వెన్నెల విజృంభణను మీ సొంతమాటల్లో రాయండి.

సామర్థ్యం : 3. భాషాంశాలు (పద జాలం)

♦ **కింది పదాలను సొంతమాటల్లో ఉపయోగించి రాయండి.**

1. స్మిత కాంతి = చిరునవ్వుల వెలుగు
ఇంటికి వచ్చిన అతిథులను స్మితకాంతితో పలకరించాలి.
2. దివి = ఆకాశం
సూర్యచంద్రులు దివిలో ప్రయాణిస్తారు.
3. మిక్కుటం = ఎక్కువ
పెద్దనోట్ల రద్దు కారణంగా పేద ప్రజలు మిక్కుటంగా బాధలు పడ్డారు.
4. రజనీకర బింబం = చంద్ర బింబం
పౌర్ణమి నాటి రజనీకరబింబం ఎంతో ఆనందాన్నిస్తుంది.

నానార్థాలు

1. వెల్లి = ప్రవాహం, పరంపర, పాలవెల్లి
2. కుండలి = పాము, నెమలి, వరుణుడు
3. నిట్టవొడుచు = ఉప్పొంగు, విజృంభించు, రోమాంచితమగు

పర్యాయ పదాలు

1. చాడ్పు = విధం, భంగి, రీతి, తీరు
2. వెల్లి = ప్రవాహం, వెల్లువ
3. కైరవం = కలువ, కల్హారం, కుమదం, ఇందీవరం
4. కౌముది = వెన్నెల, చంద్రిక, జ్యోత్స్న
5. చంద్రుడు = ఇందుడు, శశాంకుడు, నిశాకరుడు
6. తమస్సు/తమం= చీకటి, ఆంధ్యం, అంధకారం, ఇరులు

ప్రకృతులు-వికృతులు

1. సంధ్య – సంజ; 2. దిశ – దెస
3. ధర్మము – దమ్మము 4. రాత్రి – రాతిరి
5. నిశ – నిసి 6. గౌరవము – గారవము
7. యత్నము–జతనము 8. చంద్రుడు–చందురుడు

వ్యాకరణాంశాలు

♦ **కింది పదాలను విడదీసి, సంధి పేరు రాయండి**

1. రజనీశ్వరుడు = రజని + ఈశ్వరుడు –సవర్ణదీర్ఘ సంధి
2. చంద్రికాంబోధి = చంద్రిక + అంబోధి –సవర్ణదీర్ఘ సంధి
3. సముత్సుకాకృతిన్ = సముత్సుక + ఆకృతిన్ –సవర్ణదీర్ఘ సంధి
4. దివసేంద్రుడు = దివస + ఇంద్రుడు –గుణ సంధి
5. కాంతోపలంబులు = కాంత + ఉపలంబులు –గుణ సంధి
6. తలమెక్కి = తలము + ఎక్కి –ఉత్త్వ సంధి
7. చంద్రుడుదయించె = చంద్రుడు + ఉదయించె –ఉత్త్వ సంధి
8. ఖండమమరె = ఖండము + అమరె –ఉత్త్వ సంధి
9. దీర్ఘములైన = దీర్ఘములు + ఐన –ఉత్త్వ సంధి
10. ధీరంబైన = దీరంబు + ఐన –ఉత్త్వ సంధి
11. అత్యంత = అతి + అంత –యణాదేశ సంధి
12. వంటాముదము = వంట +ఆముదము –అత్త్వ సంధి
13. ఏమనిరి = ఏమి + అనిరి –ఇత్త్వ సంధి
14. అవ్విధంబున = ఆ + విధంబున –త్రిక సంధి
15. చనదొరు = చనదు + ఒరు –ఉత్త్వ సంధి

♦ **కింది పదాలకు విగ్రహ వాక్యాలు రాసి, సమాసాలను పేర్కొనండి.**

1. నలుదెసలు = నాలుగు సంఖ్య గల దెసలు –ద్విగు సమాసము
2. సూర్యచంద్రులు= సూర్యుడునూ, చంద్రుడునూ –ద్వంద్వ సమాసము

♦ **కింది పద్యపాదాల్లోని అలంకారాన్ని గుర్తించండి. లక్షణ సమన్వయం చేయండి.**

అభినుతేందు చంద్రికాంబోధి యఖిలంబు నీట
నిట్టలముగ నిట్టవొడిచె.
– ఇందులో రూపకాలంకారం ఉంది.
ఇక్కడ వెన్నెల (చంద్రిక) అనే సముద్రము (అంబుధి) నుంచి చంద్రుడు (అభినుత + ఇందు) నిండుగా (నిట్టలముగా) ఆవిర్భవించాడు (నిట్టవొడిచె) అని చెప్పడం జరిగింది. ఉపమేయమైన వెన్నెలకు ఉపమానమైన సముద్రానికి అభేదం చెప్పబడింది. కాబట్టి ఇది రూపకాలంకారం.

పద్యాలు – లక్షణాలు

♦ **తేటగీతి:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ప్రతిపాదంలో ఒక సూర్యగణం, రెండు ఇంద్ర గణాలు, మరలా రెండు సూర్య గణాలు వస్తాయి. (సూర్యుడొక్కరుండ, సురరాజులిద్దరు, దినకర ద్వయంబు తేటగీతి)
3. ప్రతిపాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది.
4. ప్రాస నియమం ఉండదు.

♦ **ఆటవెలది:**

1. ఇది ఉపజాతి పద్యం. నాలుగు పాదాలు ఉంటాయి
2. ఒకటి, మూడు పాదాల్లో వరసగా మూడు సూర్య గణాలు, రెండు ఇంద్ర గణాలు ఉంటాయి.
3. రెండు, నాలుగు పాదాల్లో ఐదు సూర్యగణాలే ఉంటాయి. (ఇన గణ త్రయంబు, ఇంద్ర ద్వయంబు హంస పంచకంబు ఆటవెలది)
4. ప్రతి పాదంలో ఒకటో అక్షరానికి నాలుగో గణ మొదటి అక్షరానికి యతి చెల్లుతుంది. యతి లేని చోట ప్రాస యతి ఉంటుంది.
5. ప్రాస నియమం ఉండదు.

‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’

మగ్గం వెంకటరమణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల.



పోటీ పరీక్షల ప్రత్యేకం
వరల్డ్ హిస్టరీ

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో ‘అక్షరాజ్య కూటమి’లోని దేశాలేవి?
1) నార్వే, స్వీడన్, డెన్మార్క్
2) ఇటలీ, జర్మనీ, జపాన్
3) అమెరికా, చైనా, స్పెయిన్
4) రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్

2. ‘కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా’ తొలి సమావేశం ఎక్కడ జరిగింది?
1) బీజింగ్ 2) నాన్‌కింగ్
3) షాంఘై 4) పెకింగ్

3. ఇటలీ ఏకీకరణోద్యమంలో కీలక పాత్ర పోషించిన గారీబాల్డీ ఎక్కడ జన్మించాడు?
1) నైస్ 2) టస్కనీ
3) సార్డీనియా 4) వెనిస్

4. ముస్తాఫ కెమాల్ పాషాకు ఉన్న బిరుదు అయిన ‘కెమాల్’ అంటే?
1) వేగు చుక్క 2) పరిపూర్ణుడు
3) రక్షకుడు 4) విమోచకుడు

5. కింది వాటిలో సరైన జత ఏది?
1) హిట్లర్ ఆత్మహత్య -1945
2) ఐక్యరాజ్య సమితి సచివాలయం – న్యూయార్క్
3) ఉదయించే సూర్యుడి భూమి – జపాన్
4) పైవన్నీ సరైనవే

6. అడాల్ఫ్ హిట్లర్ ఎవరి తత్వ సిద్ధాంతాలకు ప్రభావితుడయ్యాడు?
1) హిడెన్‌బర్గ్ 2) ముత్సుహిటో
3) జోసెఫ్ గోబెల్స్ 4) నీషి

7. కింది వాటిలో నల్లమందు యుద్ధాలు ఏయే దేశాల మధ్య జరిగాయి?
1) చైనా – బ్రిటన్
2) జర్మనీ – ఆస్ట్రియా
3) జపాన్ – అమెరికా
4) ఫ్రాన్స్ – ఇటలీ

8. ‘చైనా జాతి పిత’ అని ఎవరిని పిలిచారు?
1) సన్ యెట్ సేన్ 2) చౌ ఎన్ లై
3) చూటే 4) మావో సే టుంగ్

9. రెండో విక్టర్ ఇమ్మానుయేల్ ఏ ప్రాంత పాలకుడిగా కీర్తిగాంచి నిజాయితీపరుడైన రాజుగా ప్రసిద్ధి చెందాడు?
1) సార్డీనియా 2) ఫ్లారెన్స్
3) వెనిస్ 4) సెవాయ్

10. ‘నల్లచేయి’ అనే గుర్తు ఉన్న ‘నరోరా ఒబ్రానా సంస్థ’ ఏ దేశ విప్లవ సంస్థ?
1) బోస్నియా 2) సెర్బియా
3) ఆస్ట్రియా 4) మొరాకో

11. కౌంట్ కవూర్ స్థాపించిన పత్రిక ఏది?
1) పీపుల్స్ అబ్జర్వర్
2) ఇల్ రిసార్జిమెంటో
3) ఇస్క్రా 4) అవంతి

12. ‘మతం లేని రాజ్యం దిక్సూచి లేని నౌక లాంటిది’ అని అన్నదెవరు?
1) మెటర్నిక్ 2) ఆటోవాన్ బిస్మార్క్
3) మొదటి విలియం
4) నెపోలియన్ బోనాపార్టే

13. ఆస్ట్రియా యువరాజు ‘ఆర్చ్‌డ్యూక్ ఫెర్డినాండ్’ను ఎక్కడ హత్య చేశారు?
1) సరాజెవో 2) వార్సా
3) బెర్న్ 4) జెనీవా

14. ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బోనా పార్టే ‘కంకార్డేట్’ అనే మత ఒప్పందం ఎవరితో చేసుకున్నాడు?
1) పోప్ 10వ లియో
2) పోప్ 6వ అలెగ్జాండర్
3) పోప్ 7వ ఫయస్
4) పోప్ 5వ ఫయస్

15. వర్సయిల్స్ సంధి సమావేశంలో పాల్గొన్న ఇటలీ ప్రధాన మంత్రి ఎవరు?
1) ఆర్లాండో 2) జార్జ్ క్లెమెన్సో
3) లాయిడ్ జార్జ్ 4) ఉడ్రో విల్సన్

16. ‘యుద్ధం ప్రష్యన్‌ల జాతీయ పరిశ్రమ’ అని అన్నదెవరు?
1) డాంటన్ 2) మిరాబూ
3) రాబిస్పియర్ 4) లఫాయితే

17. కింది వాటిలో జోసెఫ్ మాజినీ స్థాపించిన సంస్థ?
1) ఎర్ర చొక్కాల దళం
2) నల్ల చొక్కాల దళం
3) తుంగ్ మెంగ్ హుయి విప్లవ సంస్థ
4) యంగ్ ఇటలీ సంస్థ

18. జపాన్‌లో ‘షింటో’ ప్రాచీన మతం. ‘షింటో’ అంటే?
1) విప్లవ భూమి 2) పవిత్ర భూమి
3) దేవతల మార్గం
4) దైవ శాపగ్రస్థ దేశం

19. నెపోలియన్ బోనా పార్టే ఏ తేదీన జన్మించాడు?
1) 1769 ఆగస్టు 15
2) 1779 జనవరి 26
3) 1789 మార్చి 19
4) 1766 అక్టోబర్ 14

20. ‘ఆసియా ఆసియావాసులకే’ అనే నినాదం ఏ దేశానిది?
1) జపాన్ 2) చైనా
3) భారత్ 4) శ్రీలంక

21. నెపోలియన్ బోనాపార్టేకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1804లో ఫ్రాన్స్ చక్రవర్తిగా అధికారం చేపట్టాడు
2) రెండో జస్టీయన్‌గా కీర్తి పొందాడు
3) 1815లో వాటర్లూ యుద్ధం చేశాడు
4) పైవన్నీ సరైనవే

22. వ్యాపార నిమిత్తం చైనాలో అడుగుపెట్టిన తొలి ఐరోపావాసులు ఎవరు?
1) బ్రిటిషర్లు 2) ఫ్రెంచ్‌వారు
3) పోర్చుగీస్‌వారు 4) డచ్చీవారు

23. నెపోలియన్ బోనాపార్టే ‘భూఖండ విధానం’ ఏ దేశానికి వ్యతిరేకంగా చేపట్టాడు?
1) ప్రష్యా 2) ఇంగ్లండ్
3) రష్యా 3) ఆస్ట్రియా

24. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో 21 డిమాండ్‌ల పత్రాన్ని జపాన్ ఏ దేశానికి పంపింది?
1) ఇంగ్లండ్ 2) రష్యా
3) ఫ్రాన్స్ 4) చైనా

25. టర్కీ.. నానాజాతి సమితిలో ఎప్పుడు సభ్యత్వం పొందింది?
1) 1932 2) 1934
3) 1936 4) 1938

26. ‘బ్లడ్ అండ్ ఐరన్’ పాలసీ సృష్టికర్త ఎవరు?
1) జోసెఫ్ మాజినీ
2) డాక్టర్ సన్‌యేట్‌సేన్
3) ఆటోవాన్ బిస్మార్క్
4) మూడో నెపోలియన్

27. ‘స్త్రీ సంపూర్ణ వ్యక్తిత్వానికి మాతృత్వం ఎలాంటిదో, సంపూర్ణ వికాసానికి యుద్ధం అలాంటిది’ అని అన్నదెవరు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) అడాల్ఫ్ హిట్లర్
4) బెనిటో ముస్సోలినీ

28. నానాజాతి సమితి సచివాలయం కేంద్ర కార్యాలయం ఎక్కడ ఉంది?
1) జెనీవా 2) న్యూయార్క్
3) బెర్లిన్ 4) మాస్కో

29. అడాల్ఫ్ హిట్లర్ స్థాపించిన ‘రహస్య పోలీస్ దళం’ ఏది?
1) రీచ్‌స్టాగ్ 2) థర్డ్ సెక్షన్
3) గెస్టాపో 4) ఆగ్‌పూ

30. నానాజాతి సమితిని ఎప్పుడు స్థాపించారు?
1) 1918 2) 1920
3) 1922 4) 1924

31. ‘ప్రాచ్య విజ్ఞాన కోశం’ అని ఏ దేశాన్ని పిలుస్తారు?
1) శ్రీలంక 2) జపాన్
3) చైనా 4) బర్మా

32. కింది వాటిలో అడాల్ఫ్ హిట్లర్ రాసిన గ్రంథం ఏది?
1) ఏప్రిల్ థీసిస్ 2) మీన్‌కాంప్
3) ద స్టడీ ఆఫ్ ఫిజికల్ కల్చర్
4) దాస్ కాపిటల్

33. బెనిటో ముస్సోలిని.. ఫాసిస్ట్ పార్టీని ఎక్కడ స్థాపించాడు?
1) వెనిస్ 2) మిలాన్
3) ఫ్లారెన్స్ 4) రోమ్

34. ‘కార్బోనరీ’ అంటే?
1) సంగీత బృందం 2) గ్రామీణ రైతులు
3) బొగ్గును కాల్చేవారు
4) యుద్ధ ఖైదీలు

35. ‘టర్కీ టర్కులకే’ అనే నినాదం ఇచ్చిందెవరు?
1) ఇస్మత్ ఇనోను
2) ముస్తాఫ కెమాల్ పాషా
3) అలీ ఫతేహి ఒక్యార్
4) జెనిటో జౌరజ్

36. ఐరోపా ఖండంలో వియన్నా కాంగ్రెస్ సమావేశం ఎప్పుడు జరిగింది?
1) 1815 2) 1817
3) 1819 4) 1821

37. కింది వాటిలో సరైన జత ఏది?
1) ఫ్యూరర్ – అడాల్ఫ్ హిట్లర్
2) ఇల్‌డ్యూస్ – బెనిటో ముస్సోలిని
3) అటాటర్క్ – ముస్తాఫా కెమాల్ పాషా
4) పైవన్నీ సరైనవే

38. పెరల్ హార్బర్ సంఘటన ఏ తేదీన జరిగింది?
1) 1941 డిసెంబర్ 7
2) 1942 డిసెంబర్ 17
3) 1943 ఆగస్టు 16
4) 1944 మార్చి 19

39. ఫాసిస్ట్ పార్టీ చిహ్నాలు ఏవి?
1) సూర్యుడు, నాగలి
2) స్వస్తిక్, నక్షత్రం 3) పావురం, పులి
4) పుల్లల మోపు, గొడ్డలి

40. ‘ఇటలీ జాతీయోద్యమానికి ఆత్మ’ అని ఎవరిని పేర్కొంటారు?
1) మాజినీ 2) గారీబాల్డీ
3) కౌంట్‌కవూర్ 4) విన్సెంట్ జియోబర్టీ

41. చైనాలో ‘బాక్సర్ తిరుగుబాటు’ ఎప్పుడు జరిగింది?
1) 1900 2) 1902
3) 1904 4) 1906

42. కింది వాటిలో సరైన జత ఏది?
1) సమురాయ్ – సైన్యాధికార వర్గం (జపాన్)
2) మంచూ – చైనాను పాలించిన చివరి రాజవంశం
3) 20వ శతాబ్దపు కన్ఫ్యూషియస్ – సన్‌యెట్‌సేన్
4) పైవన్నీ సరైనవే

43. అడాల్ఫ్ హిట్లర్ తన ఆర్థికమంత్రిగా ఎవరిని నియమించాడు?
1) లియోపాల్డ్ 2) బెనెడెట్టి
3) షాట్ 4) వాన్‌రూన్

44. ‘మెయిజీ’ అంటే?
1) విజ్ఞతతో వ్యవహరించడం
2) నియంతృత్వ పాలన
3) పెద్ద భూస్వామ్య వర్గం
4) దైవలోక చక్రవర్తి

45. చౌఎన్‌లై ప్రధానిగా ‘ప్రజా రిపబ్లిక్’ ఏ దేశంలో ఏర్పడింది?
1) జపాన్ 2) చైనా
3) ఆస్ట్రియా 4) ప్రష్యా

46. ఆటోవాన్ బిస్మార్క్ ప్రష్యా చాన్స్‌లర్‌గా ఎప్పుడు పదవీ బాధ్యతలు చేపట్టాడు?
1) 1862 2) 1864
3) 1866 4) 1868

47. ‘నాదేశం నశించే పరిస్థితుల్లో నేను జన్మించాను’ అని అన్నదెవరు?
1) మొదటి విలియం
2) 16వ లూయి 3) ముత్సుహిటో
4) నెపోలియన్ బోనాపార్టే

48. ఫ్రాంక్‌ఫర్ట్ సంధి(1871) ఏయే దేశాల మధ్య జరిగింది?
1) ఫ్రాన్స్, ప్రష్యా 2) ప్రష్యా, డెన్మార్క్
3) డెన్మార్క్, ఆస్ట్రియా
4) ఫ్రాన్స్, ఆస్ట్రియా

49. ‘ఐరోపా జబ్బు మనిషి’ అని ఏ దేశానికి పేరు ఉంది?
1) జర్మనీ 2) టర్కీ
3) ఇంగ్లండ్ 4) ఫ్రాన్స్

50. నెపోలియన్ బోనాపార్టే.. ప్రెస్‌బర్గ్ సంధి ఏ దేశంతో చేసుకున్నాడు?
1) పోలాండ్ 2) డెన్మార్క్
3) రష్యా 4) ఆస్ట్రియా

51. మొదటి ప్రపంచ యుద్ధం జరిగిన కాలం?
1) 1914-1918 2) 1915-1918
3) 1914-1917 4) 1914-1924

52. ‘బ్యాటిల్ ఆఫ్ నేషన్స్’ అని ఏ యుద్ధానికి పేరు?
1) లీప్‌జిగ్ యుద్ధం 2) వాటర్లూ యుద్ధం
3) జీనా యుద్ధం 4) ఆస్టర్లిట్జ్ యుద్ధం

53. ‘పొడెస్టాస్’ అనే ప్రభుత్వ ఉద్యోగుల పాలనలో స్థానిక స్వపరిపాలనా సంస్థలు ఏ దేశంలో పనిచేశాయి?
1) జర్మనీ 2) ఇటలీ
3) ఆస్ట్రియా 4) రష్యా

54. ముస్తాఫ కెమాల్ పాషా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఏ ప్రాంతంలో బ్రిటన్ దాడిని తిప్పికొట్టాడు?
1) కైరో 2) అంకారా
3) గాల్లిపోలి 4) టోక్యో

55. నెపోలియన్ బోనా పార్టే.. స్పెయిన్ పాలకుడిగా నియమించిన అతని సోదరుడు ఎవరు?
1) జెరోమ్ 2) టాలీరాండ్
3) ఆర్థర్ వెల్లస్లీ 4) జోసెఫ్

56. రష్యాలో ట్రాట్‌స్కీ, ఆయన అనుచరులు శత్రు సైన్యాలను ఏమని పిలిచేవారు?
1) తెల్ల సైన్యం 2) పచ్చ సైన్యం
3) నీలి సైన్యం 4) ఎర్ర సైన్యం

57. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారత్‌లో ఏ స్వాతంత్ర్యోద్యమం కీర్తిగాంచింది?
1) శాసనోల్లంఘనోద్యమం
2) సహాయ నిరాకరణోద్యమం
3) సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం
4) క్విట్ ఇండియా ఉద్యమం

58. చైనాను పాలించిన మంచూ రాజవంశ ఆఖరి చక్రవర్తి ఎవరు?
1) పూయీ 2) షియోవాంగ్టీ
3) యువాన్ 4) ముత్సుహిటో

59. జపాన్‌ను తన ఆధీనంలోకి తెచ్చుకుని, (1945) మిత్ర రాజ్యాల సైన్యానికి నాయకత్వం వహించింది ఎవరు?
1) జార్జి వాషింగ్టన్ 2) ట్రూమన్
3) జనరల్ మెకార్థర్
4) ఐసన్ హోవర్

సమాధానాలు

1) 2	2) 3	3) 1	4) 2	5) 4
6) 4	7) 1	8) 1	9) 1	10) 2
11) 2	12) 4	13) 1	14) 3	15) 1
16) 2	17) 4	18) 3	19) 1	20) 1
21) 4	22) 3	23) 2	24) 4	25) 1
26) 3	27) 4	28) 1	29) 3	30) 2
31) 3	32) 2	33) 2	34) 3	35) 2
36) 1	37) 4	38) 1	39) 4	40) 1
41) 1	42) 4	43) 3	44) 1	45) 2
46) 1	47) 4	48) 1	49) 2	50) 4
51) 1	52) 1	53) 2	54) 3	55) 4
56) 1	57) 4	58) 1	59) 3	

నాన్నా చెప్పవా

బుల్లెట్ ప్రూఫ్ రహస్యం ఏమిటి?



బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ దూసుకుపోకుండా ఒక రకమైన ప్లాస్టిక్ నిరోధిస్తుంది. దానిని లామినేట్ అంటారు. మొదట గాజు, ఆ తరువాత ప్లాస్టిక్, మళ్ళీ గాజు ఇలా బుట్లెట్ ప్రూఫ్ అమరిక ఉంటుంది. ఇది మామూలు అద్దం కంటే మందంగా ఉంటుంది. ఇందులో మధ్యలో వాడే లామినేట్ ప్లాస్టిక్ పాలీ కార్బనేట్ పదార్థం. ఇది చాలా దృఢమైనదే కాక పారదర్శకంగానూ ఉంటుంది. కవచం వంటి ఈ బుల్లెట్ ప్రూఫ్ గుండా బుల్లెట్ (తూటా) దూసుకు రాలేదు. మొదటి పొర అయిన గాజు లోంచి చొచ్చుకుపోయినా ఆ తర్వాత పొర అయిన పాలీ కార్బనేట్ లామినేట్ బుల్లెట్‌కు గల దూసుకుపోయే శక్తిని అడ్డుకుంటుంది. దీంతో బుల్లెట్ లోనికి చొచ్చుకు పోలేదు.

గాలితో పని లేని జీవులున్నాయా?



ఉన్నాయనే అంటున్నారు పరిశోధకులు. మధ్యధరా సముద్ర గర్భంలో ఏ మాత్రమూ ప్రాణ వాయువు జాడ లేని ప్రాంతంలో కొత్త జీవరాశిని పరిశోధకులు కనుగొన్నట్టు సైన్స్ డైలీ ప్రకటించింది. చుట్టూ విషపూరిత సల్ఫైడ్‌లు కలిగిన వాతావరణంలో సముద్రగర్భంలో ఉన్న ఆ జీవులను లోరిసీఫెరా వర్గంలో చేర్చారు. ఈ జీవుల్లో జీవక్రియలు బాగానే సాగుతున్నాయని, అంతే కాకుండా ఏ మాత్రమూ ప్రాణ వాయువు లేని ప్రాంతంలో పునరుత్పత్తి ప్రక్రియ కూడా ఈ జీవుల్లో సజావుగా సాగుతోందని గుర్తించారు. ప్రస్తుతం వీటిపై పరిశోధన కొనసాగుతోంది.


రంగులు వేయండి








పైన ఉన్న వింత మనిషి కింద ఉన్న పండు దగ్గరికి రావాలి. దారి చూపండి.



పైన ఉన్న రెండు బొమ్మల మధ్య 15 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.




పూరించండి – జవాబు
Vampire Bat

కింది పజిల్‌లో పక్కన ఉన్న బొమ్మల పేర్లు అడ్డం, నిలువులుగా ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

toy	b	o	a	t	p	p
boat	x	y	b	c	e	o
star	f	s	e	m	a	t
potty	s	t	a	o	c	t
peach	y	a	c	s	h	y
beach	p	r	h	y	o	t

ఎడమవైపున ఉన్న బొమ్మను చూస్తూ కుడివైపున బొమ్మ గీయండి



శ్రీకాకుళం | శనివారం | జనవరి | 6 | 2018
సాక్షి



క్రీడా జ్యోతిని వెలిగిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు



మేము సైతం అంటున్న మహిళలు



షాట్‌పుట్ విసురుతూ

- 37వ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభం
- రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు
- పోటీలను ప్రారంభించిన మంత్రి అచ్చెన్న
- మంత్రి 'తొందరపాటు'తో మార్చ్‌పాస్ట్‌కు నోచుకోని క్రీడాకారులు
- అదరగొడుతున్న శ్రీకాకుళం, గుంటూరు, కృష్ణా, విశాఖ అథ్లెట్స్

మాస్టర్స్ బ్లాస్టర్స్!

శ్రీకాకుళం న్యూకాలనీ:

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ (ఆర్ట్స్) కళాశాల మైదానం వేదికగా కింజరాపు ఎర్రన్నాయుడు మెమోరియల్ 37వ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం కన్నుల పండువులా ప్రారంభమయ్యాయి. వే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ పోటీలను రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖా మంత్రి కె.అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాంతం మర్చిపోని విధంగా ఈ పోటీలను నిర్వహించాలని కోరారు. డిసెంబర్ నాటికి కోడిరామ్మూర్తి స్టేడియాన్ని నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ తన తండ్రి జ్ఞాపకార్థం ఈ పోటీలను ఇంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుండటం గర్వకారణంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా వే ఫౌండేషన్ ఫౌండర్ సీఈఓ గంటా స్వామి మాట్లాడుతూ ఈ పోటీల కోసం గత నెల రోజులుగా చేసిన ఏర్పాట్లను వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మ, డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్‌కుమార్, మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ పేట్రన్ చౌదరి పురుషోత్తమనాయుడు, చౌదరి బాబ్జి, డాక్టర్ బాబూరావు, రాష్ట్ర సంఘ అధ్యక్షులు ఎండి కాసింఖాన్, ప్రధాన కార్యదర్శి రామ్‌ప్రసాద్, జిల్లా సంఘ అద్యక్షులు చల్లా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు పాలకొండ అప్పారావు, బొడ్డేపల్లి నారాయణ రావు, చల్లా జగదీష్, ఎండి రజయా, ఎం.వాసుదేవాచారి, ఆర్సీ రెడ్డి, బి.వి.రమణ, అథ్లెటిక్స్ కోచ్ శ్రీధర్‌రావు, ఆదిలక్ష్మి, జిల్లా బాస్కెట్‌బాల్ సంఘ అధ్యక్షులు ఎమ్మెస్ఆర్ కృష్ణమూర్తి, కార్యదర్శి టీఎంఎస్ ప్రకాష్, పీఈటీ సంఘ అధ్యక్షులు ఎం.వి.రమణ, పోలినాయుడు, సాంబమూర్తి, శ్రీనివాసరావు, పీడీలు, పీఈటీలు, వెటరన్ క్రీడాకారులు పాల్గొన్నారు.



పోటీలను లాంఛనంగా ప్రారంభిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు

క్రీడాజ్యోతితో పరుగులు..

అంతకుముందు మంత్రి అచ్చెన్నాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం క్రీడాజ్యోతిని వెలిగించారు. దాన్ని ఎండి కాసింఖాన్ దంపతులు, పాలకొండ అప్పారావు, బి.వి.రమణ, జగదీష్ అంతర్జాతీయ క్రీడాకారులు చేతపట్టుకుని పరుగులు తీసి మళ్లీ మంత్రికి అందజేశారు. అంతర్జాతీయ మాస్టర్ అథ్లెట్ ఎండి రజియా క్రీడాకారుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జిల్లాకు చెందిన అంతర్జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడాకారులను సత్కరించారు. థింసా నృత్యంతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఏర్పాట్లు చూసి గంటా స్వామిని అభినందించారు.

మార్చ్‌పాస్ట్‌కు నోచుకోని క్రీడాకారులు..

వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరగాల్సి ఉంది. అయితే మంత్రి అచ్చెన్నాయుడు ఉదయం 9.30 గంటలకు వస్తున్నానని సూచించడంతో నిర్వాహక కమిటీ ప్రతినిధులు కంగుతిన్నారు. దీంతో ఆగమేఘాల మీద ఏర్పాట్లు చేయడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. వివిధ జిల్లాల క్రీడాకారులకు వసతి కేంద్రాల నుంచి రాలేకపోయారు. దీంతో మార్చ్‌పాస్ట్ జరగలేదు. కార్యక్రమంలో 13 జిల్లాల నుంచి వెయ్యి మంది వరకు ప్లేయర్స్ పాల్గొన్నారు. రంగురంగుల దుస్తులతో క్రీడాప్రాంగణం కళకళలాడుతోంది.

చాంపియన్‌షిప్ రేసులో గుంటూరు, శ్రీకాకుళం

ప్రస్తుతం వ్యక్తిగత ప్రతిభతో కూడుకున్న అథ్లెటిక్స్ ఈవెంట్స్ కావడంతో పోటీలు నువ్వా–నేనా అన్న రీతిలో సాగుతున్నాయి. పరుగుపందాలు, హైజంప్, షాట్‌పుట్ ఈవెంట్స్‌లో గుంటూరు, కృష్ణా, శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాల క్రీడాకారులు ముందంజలో ఉన్నారు. అయితే చాంపియన్‌షిప్ టైటిల్ రేసులో గుంటూరు దూసుకెళుతోంది. గుంటూరుకు శ్రీకాకుళం గట్టి పోటీనిస్తోంది. మరో రెండు రోజులపాటు పోటీలు కొనసాగనున్నాయి. 70, 75, 80 ఏళ్ల వృద్ధులు కూడా మైదానంలో దూసుకెళ్తుండటంతో చూపరులకు ఆసక్తి కలిగిస్తోంది. పురుషులతోపాటు మహిళలూ సత్తాచాటుతుండటం గమనార్హం.



పరుగుపందెంలో 80 ఏళ్ల అథ్లెట్లు



పంచెకట్టుతో పరుగు..



క్రీడాజ్యోతితో పరుగులు తీస్తున్న అంతర్జాతీయ మాస్టర్ అథ్లెట్ ఎండి రజియా



శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాల క్రీడాకారులు

ప్రదర్శన అదుర్స్..!

శ్రీకాకుళం సిటి: బాపూజీ కళా మందిరంలో శుక్రవారం రాత్రి ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విశాఖపట్నానికి చెందిన సీహెచ్ పద్మావతి బృందం జానపద నృత్యాలు వేసి ఆటలు ఆలపించారు. అలాగే ఎస్.ఎం.పురానికి చెందిన సత్తిరాజు బృందం పలు తిరుసా, జానపద నృత్యాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో జన్మభూమి సమన్వయకర్తలు భాస్కరరావు, జిల్లా పర్యాటక శాఖాధికారి నారాయణరావు, రంగస్థల కళాకారుల సమైక్య రామచంద్రదేవ్, బి ఎ.నారాయణ, వి.జగన్నాథం నాయుడులు పాల్గొన్నారు.



అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

'మార్పు' ఐదో వర్ధంతి నేడు

శ్రీకాకుళం పాతబస్టాండ్: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు, మాజీ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులుగా 11 ఏళ్లు పని చేసిన మార్పు బాలకృష్ణమ్మ ఐదో వర్ధంతి శనివారం జరగనుంది. ఆయన సంస్మరణ సభను ఏపీటీఎఫ్ కార్యాలయంలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్నారు. కార్యక్రమం ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు సన్నశెట్టి రాజశేఖర్ ఆధ్వర్యంలో జరగనుంది. మార్పు బాలకృష్ణమ్మ 1930 జూన్ 13వ తేదీన శ్రీకాకుళం జిల్లా మందస మండలం భిన్నలమదనాపురంలో జన్మించారు. మార్పు పద్మనాభం నుంచి కమ్యూనిస్టు రాజకీయాలను పుణికిపుచ్చుకున్నారు. ఉపాధ్యాయ ఉద్యమంలో తనదైన ఒరవడి సృష్టించారు. ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్‌ను 1960లో ప్రారంభించి మిలిటెంట్ పోరాటాలను నడిపించారు. ఉపాధ్యాయ ఉద్యమంలో ధర్నా వంటి కొత్త పోరాట రూపాలను ప్రవేశపెట్టి విజయం సాధించారు. మార్పు బాలకృష్ణమ్మ 1969 జూన్‌లో గుడివాడలో జరిగిన ఏపీటీఎఫ్ సభల్లో అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1970లో పార్వతీపురం కుట్రకేసులో అరెస్టయ్యారు. రెండున్నరేళ్ల పాటు సోంపేట, విశాఖపట్నం, రాజమండ్రి తదితర జైళ్లలో ఉండి తర్వాత నిర్దోషిగా విడుదలయ్యారు. 1974 నుంచి 1985 వరకూ ఉత్తర సర్కార్ ఉపాధ్యాయ నియోజక వర్గం నుంచి శాసనమండలి సభ్యులుగా కొనసాగారు. శాసనమండలి ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్‌కు నాయకుడిగా ఉండి శాసనమండలి ఉపాధ్యాయ ఉద్యమ వేదికగా మార్చగలిగారు. 1987లో ఏపీటీఎఫ్‌ను పునర్వ్యవస్థీకరించిన తర్వాత 2008 వరకూ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. ఉపాధ్యాయ ఉద్యమకర్తగా అనేక విజయాలను సాధించారు. 1969 నుంచి మరణించిన వరకు ఆయన ఎన్నో ఉద్యమాలు, విజయాలు సాధించి, ఉపాధ్యాయ కుటుంబానికి బాసటగా నిలిచారు. జనవరి 6, 2013న హైదరాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో రాత్రి 9.30 గంటలకు తుదిశ్వాస విడిచే వరకూ ఫెడరేషన్‌కు పెద్ద దిక్కుగానే కొనసాగారు.

రేపు రాజాంలో 5కే రన్

శ్రీకాకుళం న్యూకాలనీ: జన్మభూమి– మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 7వ తేదీన 5కె రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీఓ బి.శ్రీనివాస్‌కుమార్ తెలిపారు. రాజాం పట్టణ వేదికగా జీఎంఆర్ సహకారాంతో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, సెట్‌శ్రీ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 7.30 గంటలకు సుమారు 2000 మందితో భారీగా 5కె రన్ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ 5కె రన్‌లో పాల్గొన్నవారికి టీషర్ట్‌లను అందజేస్తామన్నారు. అలాగే విజేతలకు నగదు ప్రోత్సాహకాలతోపాటు మెడల్స్, ట్రోఫీలు, సర్టిఫికెట్లను అందజేస్తున్నట్లు వెల్లడించారు. వయస్సుతో సంబంధం లేకుండా స్వచ్ఛందంగా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మరిన్ని వివరాలకు జీఎంఆర్ ఫిజికల్ డైరెక్టర్ అరుణ్‌కుమార్ (సెల్: 9866163076)ను సంప్రదించాలని కోరారు.

ప్రజా సంకల్ప యాత్ర

జన ఉత్సాహం

Praja Sankalpa Yaatra

మనవడ్ని చూసినాం.. చాలు



'మా లాంటి వాళ్ల కోసం మా మనవడు (వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి) ఎండల్లో నడిసొస్తాండాడంటే చూడాలని వచ్చినాం. ఆయన్ను చూసినాం. మా బాగోగులు అడిగినాడు. సొంత బిడ్డలా మాట్లాడినాడు. పెద్దాయన్ను (వైఎస్ రాజశేఖరరెడ్డి)ని దగ్గర నుంచి చూసినట్లుండాది. మా మనవడు అధికారంలోకి రాగానే ముసలోళ్లకంతా నెలకు రూ.2వేల పింఛన్ ఇస్తామన్నాడు. ఊరూరా ఇదే విషయం చెబుతాం. అందరూ దీవిస్తా ఉండాం. మా మనవడు కచ్చితంగా సీఎం అవుతాడు..' అంటూ కురబపల్లెకు చెందిన వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజాసంకల్ప యాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని గాండ్లపల్లె నుంచి పాదయాత్రగా బయలుదేరిన జననేత అక్కడే ఉన్న వృద్ధుల్ని కలిశారు. ఆప్యాయంగా పలకరించి వారి బాగోగులు అడగడంతో వృద్ధులు ఉప్పొంగిపోయారు. – చిత్తూరు అర్బన్



గాండ్లపల్లెలో రైతులు ప్రేమగా చుట్టిన తలపాగాతో జననేత జగన్‌మోహన్‌రెడ్డి

మాఫీ లేదు..పెట్టుబడీ లేదు



సాక్షి, చిత్తూరు : ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం చిత్తూరు జిల్లా సదుం మండలం గాండ్లపల్లెలో వరి రైతు సుధాకర్‌తో జననేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడారు. రైతుతో కలిసి ధాన్యం తూర్పారబట్టారు. అనంతరం అన్నదాత కష్టసుఖాలు అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏం అడిగారంటే..

జగన్: ఈ వరి ధాన్యం ఏ రకం?
రైతు: సోనామసూరి సార్
జగన్: ఎకరాకు ఎంత ఖర్చవుతుంది?
రైతు: రూ.30 వేల వరకు అవుతుందన్నా..
జగన్: ఎంత దిగుబడి వస్తుంది?
రైతు: 25 బస్తాల వరకు..
జగన్: ఖర్చులు పోను ఎంత మిగులుతుంది?
రైతు: ఏం మిగలట్లేదు సార్. 75 కేజీల బస్తా రూ.1000. ఇంకా రూ.5 వేలు చేతి నుంచే పడుతోంది. పాడి ఉండబట్టి ఇల్లు గడుస్తోంది.
జగన్: బ్యాంకులో ఎంత రుణం ఉంది? అప్పు మాఫీ అయ్యిందా?
రైతు : రూ.1లక్ష దాకా అప్పు ఉంది. ఒక్క రూపాయీ మాఫీ కాలేదు సార్. చంద్రబాబు నాయుడు మోసం చేసినాడు. బ్యాంకు నుంచి రెండు రోజులకొక సారి వడ్డీ అయినా కట్టాలని ఫోన్ వస్తా ఉండాది. పెట్టుబడులు చూసుకుందుమా..? అప్పులు కట్టుకుందుమా?. ఆ మహానుభావుడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఉన్నపుడు రూ.50 వేల దాకా మాఫీ అయ్యింది
జగన్: పాలలో అయినా మిగులుతోందా?
రైతు: ఆడికాడికి సరిపోతా ఉండాది సార్..
జగన్: పాలు లీటర్‌కు రూ.4 రాయితీ ఇస్తామని హామీ ఇచ్చాం తెలిసిందా?
రైతు: తెలిసింది సార్. బాగుంది. పాలపై రాయితీ ఇస్తే చాలా మంచిది. రైతు భరోసా కింద రూ.12,500 ఇస్తారని కూడా తెలిసింది.



కదిలిన జగన్ సైన్యం



ఆనంద క్షణం..



అదిగదిగో అన్న..



చెల్లెమ్మ అభివాదం..



జగనన్న అభిమానం..



రాజన్న బిడ్డను చూడాలని..



జనకెరటం : చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని సదుంలో జరిగిన బహిరంగ సభకు తరలివచ్చిన అశేష జనం

గుండె నిండా సంకల్పం..
లక్ష్య సాధనపై పట్టుదల..
ప్రజలతో మమేకమవ్వాలనే బలమైన కాంక్ష..
ఎంచుకున్న మార్గంపై విశ్వాసం..
వెంట అనుసరిస్తున్న వేలాది జనం..

.. ఇవీ వైఎస్సార్‌సీపీ అధినేత..విపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని నవ్యోత్సాహంతో పాదయాత్రలో ముందుకు నడిపిస్తున్న అంశాలు.. మొండైన ఆత్మవిశ్వాసంతో అలుపెరుగుని ఆయన అడుగులు రాష్ట్ర చరిత్రను ప్రభావితం చేస్తున్నాయి. ఉదయం తొలి అడుగు పడింది మొదలు చీకటి పడ్డాక బస చేరేవరకూ జనం మధ్యే ప్రస్థానం.. రాజన్న వారసత్వంగా పుణికిపుచ్చుకున్న చెరగని చిరునవ్వు.. సామాన్యుడ్ని అక్కున చేర్చుకునే ప్రేమానురాగం ఈ సంకల్ప సూరీడి విశిష్టతలు. ఇవి చూసే చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గ పల్లె ప్రజలు తమ నాయకుడొచ్చాడని సంబరపడుతున్నారు.. ప్రేమతో అభిమానాలు కురిపిస్తున్నారు.

రైతు బిడ్డగా..



తలపాగా ఇలా చుట్టాలి..



అధైర్యపడొద్దు అండగా ఉంటా..

అభిమానం తోడుగా..



తాత కష్టం వింటున్న మనుమడు



నవరత్నాలు తెస్తా : అక్కాచెల్లెమ్మలకు భరోసా ఇస్తున్న జననేత



నేనున్నానని : దివ్యాంగుడికి ధైర్యంచెబుతూ..

అనురాగ హారతి



గాండ్లపల్లెలో హారతి పడుతున్న అక్కాచెల్లెమ్మలు

ఆత్మీయ సెల్ఫీ



జగనన్నతో సెల్ఫీ తీసుకుంటున్న చెల్లెమ్మ

చిరు కానుక



యాదవ సంఘం నాయకుల కానుక

విన్నపాలు



కందూరు క్రాస్ వద్ద అక్కాచెల్లెమ్మల వినతి

మనువడి ఆప్యాయత



గాండ్లపల్లెలో తాతయ్యను పలకరిస్తూ..

దివ్యమైన భరోసా



సదుంలో దివ్యాంగుడితో మాట్లాడుతూ..